జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 331 | హైదరాబాద్, సెప్టెంబరు 21 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## పథకాలకు..
# డబ్బులు ఎట్లా...?




హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, హామీలకు డబ్బులు సర్దలేక ఆర్థిక శాఖ సతమతమవుతోంది. ఖజానాపై భారం పెరుగుతుండడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. నానా తంటాలు పడుతూ ఏ నెలకానెల నెట్టుకొస్తున్నారు. ఇప్పటికే బిల్లులు, స్కీముల బకాయిలు భారీగా పేరుకుపోవటంతో ఉద్యోగుల జీతాల చెల్లింపులకే అప్పులు చేస్తున్న పరిస్థితి ఉంది. ఖర్చులు ఆదాయాన్ని మించుతున్న తీరు చూస్తే ఆర్థిక నిర్వహణ గాడి తప్పుతున్నదనే ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే రైతుల పంట రుణాల మాఫీకి ఏకమొత్తంలో నిధులు చెల్లించే పరిస్థితి లేదని ఆఫీసర్లు అంటున్నారు. వాసాలమర్రి, హుజూరాబాద్? తర్వాత ప్రభుత్వం కొత్తగా మరో నాలుగు మండలాలకు దళిత బంధు ప్రకటించింది. దీనికి అవసరమైన సుమారు రూ.900 కోట్లను సమకూర్చడం తలకు మించిన భారంగా మారిందని అంటున్నారు.రైతుల పంట రుణాల మాఫీకి మూడేండ్లయినా ప్రభుత్వం తగిన నిధులు రిలీజ్? చేయలేకపోయింది. దీంతో ఏటేటా పెరుగుతున్న వడ్డీల భారంతో రైతులకు నష్టం జరిగినట్లయింది. లక్ష రూపాయల దాకా రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటిదాకా రూ.31 వేలలోపు రుణాలనే మాఫీ చేసింది. రుణమాఫీకి రూ.25 వేల కోట్లు చెల్లించాల్సి ఉంటే కేవలం రూ.732 కోట్లు ఖర్చు చేసింది. నిధుల కటకటతో ఏటేటా రుణమాఫీ నిధులు ఇవ్వకుండా దాటేస్తూ వస్తోంది. మిత్తీ విరీద మిత్తీ లెక్కలతో రూ.3,200 కోట్ల వడ్డీల భారం రైతుల ఖాతాల్లో జమవుతోంది. (మిగతా 2లో..)

## ఉద్దేశపూర్వకంగా...
# నాపై దుష్ప్రచారం
### రేవంత్‌పై కోర్టులో కేటీఆర్ పిటిషన్



హైదరాబాద్,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయ దురుద్దేశంతో, అసత్యాలను అబద్దాలను ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావాను దాఖలు చేశారు. రేవంత్ రెడ్డి గత కొంత కాలంగా తనపైన అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వహిస్తున్న (మిగతా 2లో..)3

## సీఎంగా చరణ్‌జిత్ సింగ్ చన్నీ ప్రమాణ స్వీకారం
### రాహుల్ గాంధీ, సిద్ధూలు హాజరు, అమరీందర్ సింగ్ గైర్హాజరు



చండీఘడ్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: పంజాబ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రిగా చరణ్‌జిత్ సింగ్ చన్నీ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. పంజాబ్ రాష్ట్ర గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ చన్నీతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, పంజాబ్ కాంగ్రెస్ అధినేత సిద్ధూలు హాజరు కాగా మాజీ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ గైర్హాజరు అయ్యారు. కాంగ్రెస్ నేతలు సుఖ్ జిందర్ సింగ్ రంధ్వా, ఓపీ సోనీలు పంజాబ్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణం చేశారు.మొట్టమొదటి దళిత సీఎంగా చన్నీ నిలిచారు. డిప్యూటీ సీఎంలలో ఒకరు జాట్ సిక్కు మతానికి చెందిన వ్యక్తి ఒకరు, మరొకరు హిందూ వ్యక్తి ఉన్నారు. చరణ్‌జిత్ సింగ్ చన్నీ ప్రమాణస్వీకారానికి ముందు రూప్ నగర్ గురుద్వారాను సందర్శించి ప్రార్థనలు చేశారు.

## హైదరాబాద్ రాష్ట్రం అంటూ టీఆర్ఎస్ ఫ్లెక్సీలు




హైదరాబాద్,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం అని ఉండాల్సిన చోట హైదరాబాద్ రాష్ట్రం అంటూ టీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు వేసింది. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ గా నియమితులైన బాజిరెడ్డి గోవర్ధన్.. ఇవాళ (సోమవారం) ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానంగా టీఆర్ఎస్ భవన్‌తో పాటు సిటీలోని పలు చోట్ల భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. ఇలా పెట్టిన వాటిలో "హైదరాబాద్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఇదే ఆహ్వానం భవదీయుడు బాజిరెడ్డి గోవర్ధన్" అంటూ రాసి ఉంది. దీనిపై ప్రతిపక్షాలు టీఆర్ఎస్‌ను తప్పుబడుతున్నాయి.



## టీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బాజిరెడ్డి

హైదరాబాద్,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ గా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం నగరంలోని బస్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ రెడ్డి, మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, ముఠా గోపాల్, గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ విజీ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

# మళ్లీ ఔట్ సోర్సింగ్ బాటలో సర్కార్..!



హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర సర్కారు మళ్లీ ఔట్? సోర్సింగ్? పద్ధతినే ఎంచుకున్నది. డ్కెరెక్ట్? రిక్రూట్?మెంట్ల మాటెత్తడం లేదు. రెగ్యులర్? పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు. ఇప్పటికే వివిధ డిపార్ట్‌మెంట్లలో ఔట్ సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు మొదలయ్యాయి. జూనియర్ అసిస్టెంట్ నుంచి జూనియర్ లెక్చరర్ దాకా ఇట్లనే రిక్రూట్ చేస్తున్నారు. ప్రస్తుతం హెల్త్ డిపార్ట్?మెంట్?, మైనార్టీ, బీసీ గురుకులాల్లో ఈ ప్రాసెస్? నడుస్తోంది. రాష్ట్రం ఏర్పడ్డాక ఔట్?సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలుండవని, ఖాళీలన్నీ డ్కెరెక్ట్? రిక్రూట్?మెంట్? ద్వారా భర్తీ చేస్తామని ఉద్యమ సమయంలో చెప్పిన టీఆర్?ఎస్?.. అధికారంలోకి వచ్చాక అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగులు మండిపడుతున్నారు. తెలంగాణ వచ్చినప్పటి పెద్దగా రెగ్యులర్? పోస్టుల భర్తీ లేదని, రెండు మూడేండ్ల నుంచి ఒక్క నోటిఫికేషన్? కూడా వేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తొమ్మిది నెలల కింద సీఎం కేసీఆర్? చెప్పిన మాటలు నమ్మి చాలా మంది నిరుద్యోగులు వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్? సెంటర్లలో జాయిన్? అయ్యారు.అయితే, నోటిఫికేషన్లు వేయకపోగా.. ఔట్? సోర్సింగ్? పద్ధతిలో భర్తీ చేస్తుండడంతో వాళ్లు ఇప్పుడు కోచింగ్? సెంటర్లను ఖాళీ చేసి ఇంటికి వెళ్లిపోతున్నారు. హెల్త్? డిపార్ట్?మెంట్?లో ఖాళీలను ఎక్కువగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలోనే నింపుతున్నారు. ఇటీవల 1,500 పోస్టుల వరకు ఇట్లనే భర్తీ చేశారు. వీరిలో డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ స్టాఫ్ ఉన్నారు. ఈ శాఖలో ఏండ్ల తరబడిగా రెగ్యులర్ పోస్టుల కోసం నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కరోనా ట్కెంలో 1,600 మందిని అత్యవసరంగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రిక్రూట్ చేసుకున్న ప్రభుత్వం.. కరోనా తగ్గుముఖం పట్టగానే తొలగించి రోడ్డున పడేసింది. మైనార్టీ గురుకులాల్లోని జూనియర్ కాలేజీల్లో 925 లెక్చరర్ పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రిక్రూట్? చేస్తున్నారు. దీనికి సంబంధించిన గైడ్‌ల్కెన్స్‌ను జుల్కె 27న విడుదల చేశారు. 111 జూనియర్ కాలేజీల్లో 840 ఖాళీలు, 12 ఒకేషనల్ జూనియర్ కాలేజీల్లో 85 పోస్టులను నింపుతున్నారు. ఇంగ్లిష్, ఉర్దూ, తెలుగు సబ్జెక్టుల్లో 111, మ్యాథ్సలో 80, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీల్లో 63,హిస్టరీలో 31, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్‌లో 48 చొప్పున వేకెన్సీలు ఉన్నాయి. అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. ప్రస్తుతం వెరిఫికేషన్ ప్రాసెస్ నడుస్తోంది. బీసీ గురుకులాల్లో కొత్తగా వెయ్యి ఉద్యోగాలు ప్రభుత్వం మంజూరు చేసింది. బీసీ గురుకుల సొసైటీ పరిధిలో 119 స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. దీంతో 2021?22 విద్యా సంవత్సరంలో వీటిని ప్రారంభించారు. గురుకుల జూనియర్ కాలేజీల్లో 850 టీచింగ్ పోస్టులు, (మిగతా 2లో..)



# ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులలో 78 వేల సీట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో 2021-22 విద్యాసంవత్సరంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తొలివిడత కౌన్సెలింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ నవీన్ మిట్టల్ విడుదల చేశారు. ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో కన్వీనర్ కోటాలో 78,270 సీట్లున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీల్లోలో 74,071 సీట్లుంటే 60,941 (82.27 శాతం) మందికి సీట్లు కేటాయించామని వివరించారు. 115 ఫార్మసీ కాలేజీల్లో 4,199 సీట్లు ఉన్నాయనీ, 228 (5.42 శాతం) మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. ఇంజినీరింగ్‌లో 13,130 సీట్లు, ఫార్మసీలో 3,971 సీట్లు కలిపి ఈ రెండు కోర్సుల్లో 17,101 సీట్లు మిగిలాయని వివరించారు. 115 ఫార్మసీ కాలేజీల్లో 3,470 బీ ఫార్మసీ సీట్లకుగాను 182 (5.01 శాతం) మందికి, 54 ఫార్మసీ కాలేజీల్లో 571 ఫార్మాడీ సీట్లుంటే, 46 (8.05 శాతం) మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. బీఫార్మసీలో 3,446 సీట్లు, ఫార్మాడీలో 525 సీట్లు కలిపి 3,971 సీట్లు మిగిలాయని వివరించారు. ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్‌ను తప్పనిసరిగా చేయాలనీ, దీనికి ఈనెల 23 వరకు గడువుందని తెలిపారు. తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ తర్వాతే కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో 8,624 మంది సీట్లు పొందలేదని వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 5,108 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. సున్నా ప్రవేశాలు పొందిన కాలేజీ ఒక్కటీ లేదని తెలిపారు. రాష్ట్రంలో 31 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ చేశామని ప్రకటించారు. ఇందులో వర్సిటీ కాలేజీలు ఆరు, ప్రయివేటు కాలేజీలు 25 ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో 46 ఇంజినీరింగ్ కోర్సులున్నాయని నవీన్ మిట్టల్ తెలిపారు. ఇంజినీరింగ్ తొలివిడత కౌన్సెలింగ్‌లో 13 కోర్సుల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని వివరించారు. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సీఎస్‌ఈ ఐవోటీ అండ్ సైబర్ సెక్యూరిటీ ఇంక్లూడింగ్ బ్లాక్‌చైన్ టెక్నాలజీ (సీఐసీ), కంప్యూటర్ ఇంజినీరింగ్ (సీఎంఈ), కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (సీఎస్టీ), ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈసీఐ), ఎలక్ట్రానిక్స్ అండ్ టెలిమెటిక్స్ (ఈటీఎం), మెటలర్జికల్ ఇంజినీరింగ్ (ఎంఈటీ), మెకానికల్ (మెక్ట్రానిక్స్) ఇంజినీరింగ్ (ఎంసీటీ), బీటెక్ మెకానికల్ విత్ ఎంటెక్ మాన్యుఫాక్చరింగ్ సిస్టమ్స్ (ఎంఎంఎస్), అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ (ఏజీఆర్), బయోటెక్నాలజీ (బీఐవో), డెయిరీయింగ్ (డీఆర్‌జీ) కోర్సులున్నాయని తెలిపారు. సీఎస్‌ఈ అనుబంధంగా ఉన్న 18 కోర్సుల్లో 38,796 సీట్లుంటే, 37,073 (95.56 శాతం) సీట్లు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. 1,723 సీట్లు మిగిలాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అనుబంధంగా ఏడు కోర్సుల్లో 21,456 సీట్లకుగాను 16,804 (78.32 శాతం) సీట్లు భర్తీ చేశామని వివరించారు. ఇందులో 4,652 సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. సివిల్, మెకానికల్ అనుబంధంగా 12 కోర్సుల్లో 12,764 సీట్లుంటే, 6,289 (49.27 శాతం) మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. ఇందులో 6,475 సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. తొమ్మిది ఇతర ఇంజినీరింగ్ కోర్సుల్లో 1,055 సీట్లకుగాను 775 (73.46 శాతం) మందికి సీట్లు కేటాయించామనీ, 280 సీట్లు మిగిలాయని వివరించారు.




## ఈనెల 25న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం

కొత్తగూడెం ,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 25వ తేదీన సింగరేణి భవన్లో జరిగే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో జస్ట్ 20 20 21 సంవత్స రంలో ఆర్జించిన నికర లాభాలను ప్రకటిస్తామని ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు చెల్లించవలసిన వాటాను దసరా లోపు ప్రకటిస్తుందని సింగరేణి డైరెక్టర్ ఎన్, బలరాం తెలిపారు, సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా సంస్థ ఆరంభించిన అటువంటి లాభాల్లో కార్మికులకు కార్మికులకు ఉత్తేజపరుస్తూ దానిలో భాగంగా ఈ ఏడాది కూడా ప్రకటించి పోతుందని తెలుస్తుందన్నారు సంస్థ నిర్వహించే ఎక్టర్నల్ పరీక్షలపై కొంతమంది కావాలని లేనిపోని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాడిని నమ్మవద్దని జరిగిన రోజే ఫలితాలు ప్రకటించాల్సి వస్తుందని ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్న సంస్థలను తప్పుదోవ పట్టించిందని వచ్చే అపోహలను నమ్మరాదని ఈ ఏడాది విడుదల చేసిన వివిధ రకాల పోస్టులకు సంబంధించిన పరీక్షలు ఈనెల 26న జరుగుతుందని ఆ తర్వాత 177 పోస్టులను సంబంధించిన నోటిఫికేషన్ తర్వలో విడుదల చేస్తామని తెలిపారు ఈ అమ్మకాల ద్వారా వివిధ సంస్థల నుండి సింగరేణి సంస్థ లకు రావలసిన బకాయిలు పై కాలినసుమారు 100 కోట్ల వరకు వడ్డీ వస్తుందని ఈ విషయం తేలిక కొంతమంది నాయకులు లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని ఇది సరైన విధానం కాదని అధికారులు ఏమి చేసిన సంస్థ అభివృద్ధి కోసమే కానీ పెట్టడానికి కాదని గత ఏడాది బొగ్గు ఉత్పత్తిలో కొంత వెనకబడి ఉన్నప్పటికీ వాటిని పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఇందుకోసం కార్మికులు అధికారులు కృషి చేస్తున్నారని ఈ విలేకరుల సమావేశంలో జిఎం పర్సనల్ అందెల ఆనందరావు మరియు కే బసవయ్య జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ సి ఎస్ ఆర్ తదితరులు పాల్గొన్నారు

# 5 ఏళ్ల నుంచి సాగూ...తున్న పనులు

వరంగల్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: వరంగల్ అంటే వెయ్యి స్తంభాల గుడి. వెయ్యి స్తంభాల గుడి అంటే వరంగల్. ఈ రెండింటి మధ్య విడదీయలేనంత అనుబంధం ఉంది. కాకతీయుల శిల్పకళా నైపుణ్యానికి మణిమకుటం లాంటి ఈ కట్టడాన్ని చూసేందుకు నిత్యం పెద్దసంఖ్యలో టూరిస్టులు వరంగల్? వస్తుంటారు. వచ్చేటప్పుడు ఏదేదో ఊహించుకుంటారు. తీరా ఇక్కడ గుడి పరిస్థితి చూసి డిసప్పాయింట్ అవుతున్నారు. రుద్రుడు, నందీశ్వరుడు ఉండేచోటు, ఓ నాలుగు బోర్డులు తప్ప స్తంభాలన్నీ చెట్ల పొదల్లో పడి ఉన్నాయి. మధ్యలో ఆగిన కల్యాణ మండప పనులు, అక్కడక్కడ విరిగిన రాతి శిల్పాలు, పాకురుపట్టిన కోనేరు, చిన్నచిన్న రాళ్లతో నడవలేని స్థితిలో ఉన్న లోపలి దారి వెయ్యి స్తంభాల గుడిపై సర్కారు నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి.వెయ్యిస్తంభాల గుడి రీ కన్?స్ట్రక్షన్? పనులు 2006లో ప్రారంభమయ్యాయి. ఇందులో కీలకమైంది కల్యాణ మండప నిర్మాణం. పనుల కోసం కేంద్ర పురావస్తుశాఖ రూ.7.5 కోట్లు కేటాయించింది. తమిళనాడుకు చెందిన స్తపతి శివకుమార్ 70 మంది శిల్పకారులతో కలిసి పనులు ప్రారంభించారు. ముందుగా అనుకున్న ప్రకారం రెండేండ్లలో పనులు పూర్తిచేయాలి. కొంతభాగం పూర్తయినా రెగ్యులర్ మానిటరింగ్ లేకపోవడంతో స్తపతి పనులను మధ్యలోనే ఆపేసి చెన్నై వెళ్లిపోయారు. కేంద్రమిచ్చిన బడ్జెట్‌లో ఏ పనులకు ఎంత ఖర్చు చేశారనే వివరాలను ఇక్కడి ఆఫీసర్లు ఇన్?టైంలో పంపలేదు. కొన్ని వర్క్స్?రూల్స్?కు విరుద్ధంగా చేశారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. 2008లో పనులు మళ్లీ స్టార్ట్? చేసే టైంలో పాత రేట్లకు చేయడం కుదరదని కాంట్రాక్టర్?స్పష్టం చేశారు. మరో రూ.6 కోట్ల బడ్జెట్ అవసరమని చెప్పారు. దీనిని శాంక్షన్? చేయించేవారు లేక పనులు అక్కడే ఆగిపోయాయి.గతేడాది అక్టోబర్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, రాష్ట్ర ప్లానింగ్? కమిషన్?ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌తో కలిసి వెయ్యిస్తంభాల గుడిని సందర్శించారు. వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, మేయర్ గుండా ప్రకాశ్, కేంద్ర పురావస్తుశాఖ రాష్ట్ర సూపరింటెండెంట్ మిలాన్ కుమార్ ను వెంట తీసుకొచ్చారు. ప్రాచీన కట్టడాల పరిరక్షణకు సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని చెప్పారు. కావాల్సిన ఫండ్స్? అప్పటి పార్లమెంట్ వింటర్? సమావేశాల్లో మంజూరయ్యేలా బాధ్యత తీసుకుని ఏడాదిలోపు పనులు పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. నాలుగు రోజుల్లో వారు చెప్పిన ఏడాది గడువు పూర్తవుతుంది. ఇప్పటికీ మూలకున్న పిల్లర్లను ముట్టుకున్నవారు లేరు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికైనా మన లీడర్లు సీరియస్‌గా పనిచేసి కావాల్సిన పర్మిషన్లు, ఫండ్స్? తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వెయ్యిస్తంభాల గుడి పునర్నిర్మాణంలో భాగంగా కల్యాణ మండపంలో ఏ పిల్లర్ ఎక్కడ పెట్టాలో ఈజీగా తెలిసేందుకు శిల్పులు పేయింటింగ్‌తో మార్కింగ్? పెట్టుకున్నారు. తీరా 14 ఏండ్ల టైం పట్టడంతో ఎండ, వాన కారణంగా అవి ఎక్కడికక్కడ పోయాయి. శిల్పులు ఇప్పుడు వాటిని గుర్తుపట్టడం పెద్ద సవాలే. నాడు తీయించిన ఫోటోలు, వీడియోల ఆధారంగా వారు ముందుకెళ్లాల్సి ఉంటుంది. ఇవన్నీ చేయాలంటే సకాలంలో ఫండ్స్? తేవాలి. అనుమతులు ఇప్పించాలి. బడ్జెట్ ఆధారంగా టెండర్లు పిలవాలి. అప్పట్లో ఈ కాంట్రాక్ట్? తీసుకున్న స్తపతి శివకుమార్ తిరిగి సకాలంలో ఈ వర్క్స్ కంప్లీట్ చేసేలా అగ్రిమెంట్ చేసుకోవాలి.

## పథకాలకు డబ్బులు ఎట్లా...?

(మొదటి పేజీ తరువాయి)

ఈ భారాన్ని రైతులే భరించాలని బ్యాంకర్లు అంటున్నారు. దాదాపు 32 లక్షల మంది రైతులపై ఈ ఎఫెక్ట్ ఉంటుందని అంచనా. మూడేండ్లలో బడ్జెట్‌లో రుణమాఫీకి ప్రభుత్వం రూ.17,225 కోట్లు కేటాయించినా.. ఇప్పటికీ వెయ్యి కోట్లు ఇవ్వలేకపోయింది. రాష్ట్ర ఆర్థిక దుస్థితికి స్కీము ?కేటాయింపులు, నిధుల ఖర్చు అద్దం పడుతోందని ఆర్థిక నిపుణులు అంటున్నరు.హుజూరాబాద్? బై ఎలక్షన్? నేపథ్యంలో సీఎం కేసీఆర్? కొత్తగా ప్రకటించిన దళితబంధుకు నిధుల సర్దుబాటు ఆర్థిక శాఖకు కత్తిమీద సాములా మారింది. ఈ ఏడాది బడ్జెట్?లో ఎస్సీ ఎంపవర్?మెంట్?పేరుతో ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించింది. ఒక్క హుజురాబాద్?కే ఏకంగా రూ.2 వేల కోట్లు ఖర్చు చేయాలనే ఆదేశాలతో ఆర్థిక శాఖ వర్గాలు ఉక్కిరిబిక్కిరయ్యాయి. మరో నాలుగు మండలాలు, సీఎం కేసీఆర్? దత్తత గ్రామం వాసాలమర్రిలో ఈ స్కీము అమలుకు మరో రూ.వెయ్యి కోట్లు కావాలన్నది ఆఫీసర్ల అంచనా. ఈ మూడు వేల కోట్లను అప్పులతో పాటు ఇతర స్కీముల పద్దుల నుంచి అడ్జస్ట్ చేసినట్లు స్పష్టమవుతోంది. ఈ స్కీమును రాష్ట్రమంతా అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం ఖజానాకు భారమవుతుందని, వచ్చే బడ్జెట్?నూ ప్రభావితం చేస్తుందని ఆఫీసర్లు అంటున్నారు. దళితబంధుకు ఏటా రూ.20 వేల నుంచి రూ.30 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించడం తెలిసిందే. రుణమాఫీకి రూ.23 వేల కోట్లే ఇచ్చే పరిస్థితి లేనప్పుడు దళితబంధుకు ఇంత భారీ కేటాయింపులు సాధ్యం కాదని ఆఫీసర్లు చేతులెత్తేస్తున్నారు.ఇటీవలి లెక్కల ప్రకారం ఏప్రిల్ ?నుంచి ఆగస్టు వరకు రాష్ట్ర మొత్తం రాబడి రూ.66,000 కోట్లు కాగా అందులో రూ.20,400 కోట్లు అప్పులే! సగటున నెలకు రూ.4 వేల కోట్ల అప్పులు తెస్తేనే రాష్ట్ర ఆర్థిక నిర్వహణ కష్టంగా సాగుతోంది. ప్రతినెలా జీతాలకు రూ.2,500 కోట్లతో పాటు అప్పుల కిస్తీలు, వడ్డీలకు రూ.3,500 కోట్లు వెచ్చించాల్సి వస్తోంది. పాత అప్పుల వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు తేవాల్సిన పరిస్థితి! ఇలాంటి టైమ్?లో భారీ అంచనాలతో తెస్తున్న స్కీములకు కావాల్సిన పైసలు ఎక్కణ్నుంచి తెస్తారని ఆర్థిక నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

## మళ్లీ ఔట్ సోర్సింగ్ బాటలో సర్కార్..!

(మొదటి పేజీ తరువాయి)

150 వరకు నాన్ టీచింగ్ పోస్టులను నింపనుంది. వీటిని డైరెక్ట్? రిక్రూట్?మెంట్? పద్ధతిలో కాకుండా గెస్ట్ ఫ్యాకల్టీ, గెస్ట్? ఎంప్లాయీస్ పద్ధతిలో నియమించనుంది. ఇందుకోసం అప్లికేషన్లు తీసుకున్నారు. గతేడాది డిసెంబర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు వీలైనంత త్వరగా భర్తీ చేస్తామని కేసీఆర్? ప్రకటించారు. ఈ ప్రకటన చేసి 9 నెలలవుతున్నా ఒక్క నోటిఫికేషన్ రాలేదు. మూడేండ్లుగా జాబ్ నోటిఫికేషన్లు లేకపోవడంతో లక్షలాది మంది నిరుద్యోగులకు ఏజ్ బార్ అవ్వగా, మరికొందరు ఏజ్? బార్?కు దగ్గర్లో ఉన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ త్వరలో 50వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రులు, లీడర్లు చెప్తున్నా.. ఒక్క నోటిఫికేషన్? రాలేదని నిరుద్యోగులు మండిపడుతున్నారు. హుజూరాబాద్? ఉప ఎన్నికల ప్రచారంలోనూ మంత్రులు ప్రచారం చేస్తున్నారని వారు అంటున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు 50 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తాయి. ఏండ్ల తరబడి కొలువులు లేక ఎదురుచూస్తున్న నిరుద్యోగులు.. ఈసారి ఎట్లయినా కొలువు కొట్టాలనే పట్టుదలతో ప్రిపరేషన్? మొదలుపెట్టారు. హైదరాబాద్, జిల్లా కేంద్రాల్లో కోచింగ్? సెంటర్లలో వేల రూపాయల ఫీజులు కట్టి చేరారు. నోటిఫికేషన్లు వేయకపోవడం, ఔట్? సోర్సింగ్? పద్ధతిని అనుసరిస్తుండటంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. నోటిఫికేషన్లు వేసే పరిస్థితి కనిపించడంలేదని అనేక మంది మళ్లీ సొంతూర్లకు వెళ్లిపోతున్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్‌కు ఇన్ డైరెక్ట్‌గా రూట్లు

హైద్రాబాద్,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఆర్టీసీకి సంబంధించిన కొన్ని ఇంటర్ స్టేట్ రూట్లను ప్రైవేట్‌కు అప్పజెప్పే ప్రయత్నం జరుగుతోందా..? ఇంటర్ స్టేట్ ఒప్పందం పేరుతో ప్రైవేట్ ట్రావెల్స్‌కు ఇన్ డైరెక్ట్‌గా రూట్లు ఇచ్చేసే ప్లాన్ నడుస్తోందా..? అంటే అవుననే ఆన్సర్లు వస్తున్నాయి. ఇన్‌డైరెక్ట్‌గా ప్రైవేట్ ట్రావెల్స్‌కు లబ్ధి చేకూరేలా తెలంగాణ సర్కార్ వ్యవహరిస్తోందని యూనియన్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నాయి. అందుకే ఇంటర్ స్టేట్ ఒప్పందంలో భాగంగా లక్ష కిలోమీటర్లు తగ్గించుకోవాలని ఏపీకి అల్టిమేటం జారీ చేసిందని.. అందువల్లే చర్చలు కొలిక్కి రావడం లేదని చెబుతున్నాయి.కరోనాతో ఇంటర్ స్టేట్ బస్సులు ఆగిపోయాయి. ఏపీతో ఇంటర్ స్టేట్ అగ్రిమెంట్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. దీనిపై ఏపీలో ఒకసారి, ఇక్కడోసారి చర్చలు జరిగాయి. తెలంగాణ బస్సులు ఏపీలో ఎన్ని కిలోమీటర్లు తిరిగితే, ఏపీ బస్సులు కూడా ఇక్కడ అన్ని కిలోమీటర్లే తిరగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం ఏపీ బస్సులు తెలంగాణలో 2.64 లక్షల కిలోమీటర్లు తిరుగుతుండగా, తెలంగాణ బస్సులు ఏపీలో 1.52 లక్షల కిలోమీటర్లు మాత్రమే తిరుగుతున్నాయి. ఏపీ ప్రభుత్వం లక్ష కిలోమీటర్లు తగ్గించుకోవాలని, అప్పటి దాకా బస్సులు నడిపేదే లేదని రాష్ట్ర ప్రభుత్వం తెగేసి చెప్పింది. దీంతో ఏపీ మెట్టు దిగొచ్చి 50 వేల కిలోమీటర్లు తగ్గిస్తామని లెటర్ రాసినా ఫలితం లేకపోయింది.తెలంగాణలో ఏపీ బస్సులు1,006 తిరుగుతుండగా, ఏపీలో తెలంగాణ బస్సులు 746 వరకు ఉన్నాయి. లక్ష కిలోమీటర్లు తగ్గితే, దాని ప్రకారం 500 బస్సులు తగ్గుతాయి. ఈ లెక్కన చూసుకున్నా రోజుకు 20 వేల మంది ప్రయాణికుల జర్నీకి తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. రెండు రాష్ట్రాలు బస్సులు నడపకపోవడంతో ఫైనల్‌గా ప్రైవేట్ ట్రావెల్స్ ఎంటర్ అయ్యే అవకాశం ఉంది. ఈ ఉద్దేశంతోనే తెలంగాణ సర్కారు ఇన్‌డైరెక్ట్‌గా ప్రైవేట్ కు సహకరిస్తోందని ఆర్టీసీ యూనియన్లు ఆరోపిస్తున్నాయి. టీఎస్ ఆర్టీసీ అధికారులు మాత్రం బస్సులు తగ్గినా ఇబ్బంది ఉండదని, ఉన్న బస్సుల్లోనే ఓఆర్ పెరుగుతుందని అంటున్నారు. లాంగ్ రూట్లలో ప్రైవేట్ ట్రావెల్స్ ఎంటరైతే ఆర్టీసీకి రెవెన్యూ తగ్గిపోయే అవకాశం ఉందని చెప్తున్నారు.ఇంటర్ స్టేట్ సర్వీసుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిజాయతీగా లేనట్లు అనిపిస్తోంది. తెలంగాణ కంటే ఎక్కువగా ఉన్న లక్ష కిలోమీటర్లను పెంచుకోవాలని ఏపీ ప్రపోజల్ చేసింది. లేకుంటే 50 వేల కి.మీ. పెంచుకోవాలని ప్రతిపాదించింది. ఈ రెండు ప్రపోజల్స్ సమంజసంగా ఉన్నాయి. కానీ లక్ష కి.మీ. తగ్గించుకోవాలని ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిపాదన చేయడమంటే, ఆ లక్ష కి.మీ. రూట్లను ప్రైవేటు రవాణా బస్సులు ఆక్రమిస్తాయి. ఇన్‌డైరెక్ట్‌గా ప్రైవేట్‌కు అప్పగించే కుట్ర జరుగుతోంది.రాష్ట్ర సర్కార్ తీరు ఆర్టీసీని వీక్ చేసి, ప్రైవేట్ బస్సులను ప్రోత్సహించేలా ఉందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఆరోపించారు. ఇంటర్ స్టేట్ సర్వీసులపై ఇప్పటికే మూడుసార్లు చర్చలు జరిగాయని, కానీ టీఎస్ఆర్టీసీ వైపు నుంచి రెస్పాన్స్ లేదన్నారు. బస్సులు లేకపోతే బస్సులు కొనాలని, ఇందుకు ప్రభుత్వం ఫండ్స్ ఇవ్వాలని చెప్పారు. ఆర్టీసీని సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఓ వైపు రెండు రాష్ట్రాల మధ్య ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నడిపిస్తూ లాభాలు గడిస్తుంటే, ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయని చెప్పారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇంటర్ స్టేట్ బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంజన్ కుమార్ యాదవ్‌కు దాసోజు పరామర్శ



హైదరాబాద్: కరోనా కారణంగా అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్, జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ పరామర్శించారు. అంజన్ కుమార్ ఆరోగ్య వివరాలను వైద్యులను, అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు, జాతీయ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్‌ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఉద్దేశపూర్వకంగా... నాపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు హాజరవుతున్న వ్యక్తులతో తనకు ఎలాంటి సంబంధం లేదు. ఆయా కేసులతో కానీ తనకు ఎలాంటి సంబంధం లేకున్నా, రేవంత్ రెడ్డి దురుద్దేశ పూర్వకంగా తన పేరును వాడుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కేటీఆర్ కోర్టులో కేసు దాఖలు చేశారు. ఇలాంటి దుష్ప్రచారం వల్ల కలిగిన పరువు నష్టానికి తగిన పరిహారం చెల్లించడంతో పాటు క్రిమినల్ ప్రొసీడింగ్స్ ని సైతం ప్రారంభించాలని కేటీఆర్ కోరారు. గౌరవ న్యాయస్థానం తనపై రేవంత్ చేస్తున్న అసత్య ప్రచారాలను గుర్తించి, ఇలాంటి దురుద్దేశ కార్యక్రమాలకు పాల్పడుతున్న నిందితులను తగిన విధంగా శిక్షిస్తుందన్న విశ్వాసం తనకు ఉందని కేటీఆర్ అన్నారు.తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విసిరిన వైట్ ఛాలెంజ్‌పై కేటీఆర్ ఘాటుగా స్పందించిన విషయం విదితమే. తాను ఎలాంటి టెస్టులకైనా సిద్ధంగా ఉన్నాను. రాహుల్ గాంధీ కూడా డ్రగ్స్ టెస్టుకు సిద్ధమైతే.. తానే ఢిల్లీ ఎయిమ్స్‌కు వెళ్తానని కేటీఆర్ ట్వీట్ చేశారు. చర్లపల్లి జైలుకు వెళ్లొచ్చిన వారితో టెస్టులు చేయించుకునే స్థాయి తనది కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.ఒక వేళ తాను టెస్టులు చేయించుకుని, క్లీన్‌చీట్‌తో వస్తే రేవంత్ రెడ్డి తనకు క్షమాపణలు చెప్పి, పదవులు వదులుకుంటారా? అని కేటీఆర్ సూటిగా అడిగారు. ఓటుకు నోటు కేసులో లై డిటెక్టర్ టెస్టులకు రేవంత్ సిద్ధమా? అని కేటీఆర్ అడిగారు.

## కోరట్ల గూడెం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం



పాలేరు సెప్టెంబర్బి 19 ప్రజాపాలన ప్రతినిధి : నెలకొండపల్లి మండల కోరట్ల గూడెం గ్రామంలో సమ్మక్క సారక్క గుడి దగ్గర శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథుల గా ఎస్సై అశోక్ రెడ్డి పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా %ూ×% అశోక్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరగనున్న నవరాత్రులులను కోవిడ్ నిబంధనలు పాటిస్తూ గణేష్ మండపాల వద్ద ప్రతి ఒక్కరు నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం విధించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ కీ తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో కోరట్ల గూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి గారు గ్రామ పెద్దలు కొత్తపల్లి వీరయ్య కొత్తపల్లి సుబ్బయ్య వైస్ సర్పంచ్ వాసంశెట్టి నాగేశ్వరరావు బచ్చల కూరి నాగరాజు మార్తి కోటేశ్వరరావు వాసంశెట్టి వెంకట్రామయ్య పసుపులేటి వెంకటేశ్వర్లు యూత్ వాసంశెట్టి హరి మార్తి భరత్ రావూరి క్రాంతి సత్యాల గోపి రసీం శెట్టి తేజ గురిజాల గోపి తాళ్లూరి మోహన్ కృష్ణ గురజాల జి వి ఆర్ పెద్దలు పిల్లలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ వేతనాలు సకాలంలో మంజూరు చేయాలి

### వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాద గోని జంగయ్యగౌడ్ సోమవారం ముఖ్య నాయకుల తో కలిసి మాట్లాడుతూ 20 వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు సకాలంలో వేతనాలు మంజూరు చేయక నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ సమయంలో ఎంతో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం వేతనాలు సకాలంలో చెల్లించక ఇబ్బందులకు గురి చేయటం సరైన పద్ధతి కాదు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పటు అయితే ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేస్తాను ఆర్టీసీ కార్మికుల ను అన్ని విధాలుగా అపుకుంటాం అని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పటమే కాకుండా సకాలంలో వేతనాలు కూడా సకాలంలో మంజూరు చేయటం లేదు అని ఆర్టీసీ కార్మికులు ఆందోళ చెందుతున్నారు. నెల రాగానే ఇంటిలో ఎన్నో ఖర్చులు ఉంటాయి 20వతేది వరకు కూడా వేతనాలు రాక పోవటంతో సమయానికి ఖర్చులకు డబ్బులు అందక ఆర్టీసీ కార్మికులు అప్పులు చేసి మరీ జీవనం సాగిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే మా బ్రతుకులు మారతాయి మాకు మంచి రోజులు వొస్తాయి అనుకున్నాం గాని వేతనాల చెల్లింపు విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుంది అనుకోలేదు అన్నారు స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రతి నెల ఒకటవ తేదీ రోజు ఆర్టీసీ కార్మికుల వేతనాలు తమ బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేవి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో 15వ తేదీ దాటితే కానీ వేతనాలు రావటం లేదన్నారు. ఈ నెల20వ తేదీ వచ్చినా ఇప్పట్టి వరకు ఆర్టీసీ కార్మికుల కు వేతనాలు చెల్లించక పోవటం సిగ్గు చేటు అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి నెల సకాలంలో వేతనాలుమంజూరు చేయాలి డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలోవైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల తో కలసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం వైయస్సార్ పార్టీ నాయకుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్,యాచారం మండలం వైయస్సార్ పార్టీ నాయకుడుపంది జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలి

### చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజాపాలన : టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారు కార్యకర్తలను సమన్వయపరుస్తూ కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సంయుక్తంగా అన్నారు. ఆదివారం వికారాబాద్ తేజ కన్వెన్షన్ లో తెరాస పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన మండల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. వికారాబాద్ పట్టణ అధ్యక్షునిగా దావల్ గారి ప్రభాకర్ రెడ్డి. వికారాబాద్ మండల అధ్యక్షునిగా నారెగూడెం కమాల్ రెడ్డి. మోమిన్ పేట్ మండల అధ్యక్షునిగా వెంకట్.బంట్వారం మండల అధ్యక్షునిగా రాములు యాదవ్. మర్పల్లి మండల అధ్యక్షునిగా నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి. కోట్ పల్లి మండల అధ్యక్షునిగా అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్య మౌళిక వసతుల కల్పనల సంస్థ అధ్యక్షుడు నాగేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జహాంగిర్ పాషా, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, ఏఎంసిలు, పిఏసిఎస్ చైర్మన్లు, వైస్ చైర్మెన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రజాపాలన :జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో జరుగుచున్న అభివృద్ధి పనులలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో పంచాయతీరాజ్, రోడ్డు-భవనాలు, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా జరుగుచున్న నల్లా కనెక్షన్లు, పైప్ లైన్ పనులపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వెలిబుచ్చారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా ఇవ్వవలసి నల్లా కనెక్షన్లలో 1000 ఇండ్లకు కనెక్షన్ ఇవ్వడంలో జాప్యంతో పాటు చెన్నూర్ మున్సిపల్ పరిధిలో జరుగుచున్న పనులపై అసహనం వ్యక్తం చేశారు. పెద్ద చెరువు క్రింద మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలని, మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. దసరా, బతుకమ్మ పండుగ సమీపిస్తున్నందున చెరువు సమీపంలోని శివాలయంకు వెళ్ళే దారి ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా నివాసాల నుండి చెత్తను తడి, పొడి క్రింద వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, వర్షాకాలం కావడంతో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, మురుగుకాలువలలో పూడిక లేకుండా ఎప్పకటప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు. సంబంధిత పనులను త్వరగా పూర్తి చేయాలని, లేని పక్షంలో అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రకాష్, రోడ్డు భవనాల శాఖ ఈ. ఈ. రాము, మిషన్ భగీరథ డి.ఈ. వెంకటేష్, పంచాయతీరాజ్ డి. ఈ. స్వామిరెడ్డి, మున్సిపల్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాచారం మండలం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజవర్గం యాచారం మండలం టిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక టిఆర్ఎస్ రాబోయే రోజుల్లో ఇంకా మరింత పుంజుకుంటాయని కర్నాటి రమేష్ గౌడ్ పార్చ భాష అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు టిఆర్ఎస్ పార్టీని మరింత యువతీ యువకులు కలిపి మరింత పార్టీని బలోపేతం చేస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం జడ్పిటిసి చిన్నోళ్ళు జంగమ్మ యాదయ్య సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఏం పి నామా పరామర్శ



బోనకల్లు ప్రజాపాలన ప్రతినిధి 20వ తేదీ సెప్టెంబ బోనకల్ మండలంరాయనపేట గ్రామంలో టిఆర్ఎస్ లోక్ సభ పక్షనేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం టిఆర్ఎస్ యూత్ నాయకులు మోదుగ కొండలరావు మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు మరిది నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బంధం శ్రీను, చిత్తారి సింహాద్రి, మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగా రవి, తన్నీరు రవి కుమార్, మండల టిఆర్ఎస్ కార్యదర్శి చేబ్రోలు మల్లికార్జునరావు, రాయన పేట టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏడుకొండలు, ఉయ్యూరి రాధాకృష్ణ, కిన్నెర పాపారావు, పెదప్రోలు నాగేశ్వరరావు, ఉద్దండు, ఆబ్బురి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల మండలం నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజవర్గం మంచాల మండలం టిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక అధ్యక్షులు చీరాల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బహదూర్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మాకు బాధ్యత అప్పగించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. టిఆర్ఎస్ రాబోయే రోజుల్లో ఇంకా మరింత పుంజుకుంటాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు టిఆర్ఎస్ పార్టీని మరింత యువతీ యువకులు కలిసి మరింత పార్టీని బలోపేతం చేస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపీపీ నర్మద లచ్చిరాం నాయక్ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## సీతా హోమ్స్ కాలనీ లో గణనాథుని లడ్డూకైవసం చేసుకున్న జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి



బాలాపూర్: సెప్టెంబర్ 20, ప్రజాపాలన (ప్రతినిధి): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ పరిధిలోని సీతా హోమ్స్ కాలనీ లో గణేషు నవరాత్రి ఉత్సవాలు అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాట లో స్థానిక కార్పొరేటర్ జిల్లెలా అరుణా ప్రభాకర్ రెడ్డి 33,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు.కాలనీ వాసులు మాట్లాడుతూ.... స్థానిక కార్పొరేటర్ చేస్తున్న అభివృద్ధితో పాటు కాలనీ సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కారం చేస్తూ, కాలనీ లో ఒక్కడిగా కలిసిపోయి సాదా సీదాగా ఉంటూ అందరిని పలకరించి సమస్యలు తెలుసుకొని, ఆ సమస్యను వెంటనే పరిష్కారం చూపే నాయకుడిని కాలనీ వాళ్ళు అభినందిచారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. మీ సమస్య... నా సమస్యగా.. ఎల్లవేళలా మీ గురించి మీకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అసోసియేషన్ వాళ్లు శాలువాలతో సన్మానించి గణనాథుని లడ్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళా మణులు, తదితరులు పాల్గొన్నారు.

## రాపల్లి లో కోవిడ్ వ్యాక్సినేషన్



బోనకల్: ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబడబోనకల్ మండలంరాపల్లి గ్రామంలో ఆదివారం రోజున కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం లో భాగంగా పలువురికి సర్పంచ్ తిరుమల రావు ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేయడం జరిగినది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మండడపు తిరుమలరావు మాట్లాడుతూ కరోనా నియంత్రణ కోసం ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే వాక్సిన్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తద్వారా కరోన మహమ్మారి మన దేశం నుండి పారద్రోలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ కొండలు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు నాగేశ్వరరావు అంగన్వాడీ సిబ్బంది ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీసిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లలో ఉచిత టికా సెంటర్స్

బాలాపూర్:సెప్టెంబర్20,ప్రజాపాలన ప్రతినిధి : బడంగ్ పెట్



కార్పొరేషన్ పరిధిలోని నాదరుగుల్ 8వ,9వ,27వ డివిజన్ లలో వ్యాక్సిన్ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక కార్పొరేటర్లు ప్రారంభించారు. పలువురు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ కరోనా టీకా వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల టీకా నే శ్రీరామరక్షగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గ్రామస్తులు, స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గుడేపు ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజవర్గం యాచారం మండలం టిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కోట వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మాకు బాధ్యత అప్పగించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. టిఆర్ఎస్ రాబోయే రోజుల్లో ఇంకా మరింత పుంజుకుంటాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు టిఆర్ఎస్ పార్టీని మరింత యువతీ యువకులు కలిపి మరింత పార్టీని బలోపేతం చేస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 21, సెప్టెంబరు 2021

# 'ఔకస్' ప్రమాద ఘంటికలు

ఇప్పటికే అనేకానేక కూటములతో కిక్కిరిసివున్న ప్రపంచంలోకి మరో సైనిక కూటమి అడుగు పెట్టింది. గత కొన్నేళ్లుగా చైనా పోకడలతో స్థిమితం లేకుండా పోయిన అమెరికాయే ఈ కొత్త కూటమి పుట్టుకకు కూడా కారణం. ఆస్ట్రేలియా, బ్రిటన్, అమెరికాలున్న ఈ త్రైపాక్షిక కూటమిని ఆ దేశాల పేర్ల గుదిగుచ్చి 'ఔకస్'గా వ్యవహరించబోతున్నారు. అఫ్ఘానిస్తాన్‌లో రెండు దశాబ్దాలపాటు తిష్టవేసి సాగించిన యుద్ధం ఆశించిన ఫలితం ఇవ్వకపోగా, తాలిబన్‌ల ధాటికి కకావికలై అవమానకర రీతిలో నిష్క్రమించాల్సివచ్చిన అమెరికాకు ఈ కొత్త కూటమి ఓదార్పునిచ్చే మాట వాస్తవమే. కానీ మూడు దేశాల అధినేతలూ కూటమి ఏర్పాటు గురించి ప్రకటించిన కాసేపటికే చైనా సంగతలావుంచి... మిత్ర పక్షాలైన ఫ్రాన్స్, యూరోపియన్ యూనియన్(ఈయూ)లనుంచి వినబడిన అపస్వరాలు రాగల రోజుల్లో ఆసక్తికర పరిణామాలు సంభవించబోతున్నాయన్న అభిప్రాయం కలిగిస్తున్నాయి. ఏడు దశాబ్దాలపాటు పూర్వపు సోవియెట్ యూనియన్, అమెరికాల మధ్య సాగిన ప్రచ్ఛన్న యుద్ధం బెడద 90వ దశకం నుంచి తొలగిందని అందరూ అనుకుంటుండగా ఈ ఏడాది మార్చిలో చతుర్భుజ కూటమి(క్వాడ్) దేశాల తొలి శిఖరాగ్రం జరిగింది. దానిపై కొంత 'నాగరికంగా' స్పందించిన చైనా... ఈసారి మాత్రం అన్ని మొహమాటాలనూ, దౌత్య మర్యాదలను వదిలి ఆస్ట్రేలియానుద్దేశించి బెదిరింపులకు దిగింది. చైనా కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక అయిన 'గ్లోబల్ టైమ్స్' సంపాదకీయం ద్వారా గట్టి హెచ్చరికలే పంపింది. భౌగోళికంగా చూస్తే చైనా, ఆస్ట్రేలియాల మధ్య ఏ రకమైన పొర పొచ్చాలూ లేవని, కానీ ఆస్ట్రేలియా తనంత తానుగా చైనా%--%అమెరికాల వైరంలో తలదూర్చి కొరివితో తలగోక్కుంటున్నదని దాని సారాంశం. అమెరికా అండ చూసుకుని సైనిక దుస్సాహసానికి పాల్పడితే చైనా 'నిర్దాక్షిణ్యం'గా బదులుతీర్చుకోవడం ఖాయమని బెదిరించింది. బహుశా దక్షిణ చైనా సముద్రంలో తమ ప్రాణాలను వృథా చేసుకునే పాశ్చాత్య సైనిక పటాలంలో తొలి వంతు ఆస్ట్రేలియాదే కావొచ్చని కూడా విస్పష్టంగా సంకేతాలు పంపింది. చైనా ఆగ్రహావేశాల మాట అటుంచి ఆస్ట్రేలియా యుద్ధకాలంలో ఏర్ప డిన 'అంజుస్'లోనూ అది కొనసాగుతోంది. క్వాడ్‌లో సరేసరి. అందులో అమెరికా, భారత్, జపాన్‌లతోపాటు అది కూడా ఉంది. అయితే ఈ మూడు కూటముల తీరుతెన్నులూ వేరు. ఫైవ్ ఐస్ అప్పటి సోవియెట్ యూనియన్‌పై నిఘా పెట్టి ఆ సమాచారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసింది. అంజుస్ రెండో ప్రపంచ యుద్ధకాలంలో జపాన్‌కు వ్యతిరేంగా అమెరికా, బ్రిటన్‌ల కోసం ఏర్పడింది. క్వాడ్ చైనాకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన కూటమి. కానీ కొత్తగా అడుగుపెట్టిన 'ఔకస్' ఆస్ట్రేలియాకు అణుశక్తితో నడిచే జలాంతర్గాములను జలాంతర్గాముల కొనుగోలుకు ఆస్ట్రేలియా 4,300 కోట్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకుని...ఆ ప్రాజెక్టుపై దాదాపు 1,800 కోట్ల డాలర్లు వ్యయం చేశాక ఏకపక్షంగా దాన్నుంచి తప్పుకోవటం ఫ్రాన్స్ ఆగ్రహావేశాలకు కారణం. అవసరమైన ఆహారం, మంచినీరు ఉన్నంతకాలం సముద్ర జలాల్లో గుట్టుచప్పుడు కాకుండా సంచరించడానికి వెసులుబాటుండే అణు శక్తి జలాంతర్గాముల ముందు... ఆక్సిజెన్ కోసం పదే పదే ఉపరితలానికి రాకతప్పని స్థితిలో ఉండే డీజిల్%--%విద్యుత్ జలాంతర్గాములు సురక్షితమైనవి కాదని ఆస్ట్రేలియా అభిప్రాయపడుతోంది. అటు

ఈ కూటమికి సై అనడం ప్రపంచ దేశాలన్నిటికీ ఆశ్చర్యం కలిగించింది. వాస్తవానికి అమెరికా ప్రమేయం ఉన్న కూటముల్లో ఆస్ట్రేలియాకు సభ్యత్వం ఉండటం కొత్తేమీ కాదు. 1941లో అమెరికా, బ్రిటన్, కెనడా, న్యూజిలాండ్‌లతో పాటు 'ఫైవ్ ఐస్'(అయిదు నేత్రాల) కూటమిలో అది కూడా భాగస్వామి. రెండో ప్రపంచ సమకూర్చాలని నిర్ణయించింది. అదే చైనాకు ఆగ్రహం కలిగిస్తున్న అంశం. ఇది కేవలం దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో తన ఆధిపత్యాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించిందేనని ఆ దేశం రగిలిపోతోంది. కారణాలు వేరైనా ఫ్రాన్స్‌కు సైతం అమెరికా, ఆస్ట్రేలియాల పోకడలు ఏమాత్రం నచ్చడం లేదు. తనతో డీజిల్%--%విద్యుత్‌లతో నడిచే వేల కోట్ల డాలర్ల కాంట్రాక్టును మిత్ర దేశమన్న మర్యాద కూడా లేకుండా అమెరికా సొంతం చేసుకుందన్న బాధ ఫ్రాన్స్‌ను పీడిస్తోంది. ఈయూ అభ్యంతరం వేరు. ఇన్ని దశాబ్దాలుగా నాటో కూటమి ద్వారా తమ వల్ల ప్రయోజనం పొందిన అమెరికా మాట మాత్రమైనా చెప్పకుండా భిన్నమైన బాట పట్టడం ఈయూ సహించలేకపోతోంది. ఈయూ నుంచి బయటికొచ్చాక బ్రిటన్ తీసుకున్న అతిపెద్ద వ్యూహా త్మక నిర్ణయం ఈ 'ఔకస్'. అమెరికా సాంకేతికతతో తమ దేశంలోనే ఈ జలాంతర్గాముల నిర్మాణం జరుగుతుంది గనుక దానికిది లాభసాటి బేరం కూడా. అయితే ఒకటి మాత్రం నిజం. పోఖ్రాన్‌లో మనం అణుపరీక్ష జరిపినప్పుడు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని ఉల్లంఘించామని ఆరోపిస్తూ తమ రక్షణ రంగ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న భారత శాస్త్రవేత్తలను గంటల్లో దేశం వదిలిపోవాలని గెంటేసిన ఆస్ట్రేలియా ఇప్పుడు ఆ 'చాదస్తం' ఎందుకు వదిలిపెట్టాల్సి వచ్చిందో సంజాయిషీ ఇవ్వాల్సివుంది. డోనాల్డ్ ట్రంప్ హయాంలో తీసుకున్న నిర్ణ యాలు ఈయూ దేశాలను క్రమేపీ అమెరికాకు దూరం చేశాయి. అమెరికాను కాదని అవి రష్యాతో గ్యాస్ పైప్‌లైన్‌పై ఒప్పందానికొచ్చాయి. ఇప్పుడు బైడెన్ ఆవిష్కరించిన 'ఔకస్' వాటిని మరింత దూరం చేయడం ఖాయం. ఈ పరిణామంతో మున్ముందు పునరేకీకరణలు ఎలా ఉంటాయో, ఎవరు ఏ శిబిరంలో చేరతారో... వాటి పర్యవసానాలేమిటో చూడాల్సి వుంది. అయితే 'ఔకస్' పూర్తి స్థాయిలో అమలైతే రాజుకునే ఘర్షణలు ఆసియా ఖండ దేశాలన్నిటినీ చుట్టుముట్టడం ఖాయం.


## ఆరేళ్ళ పాపకోసం ...

అర్ధరాత్రి
సగం నిద్ర
రైలు పెట్టెలో
కిటికీ పక్కన వ్యూలో
జాబిలి రెచ్చిపోతోంది
చల్లగాలిలో వెన్నెల స్నానం
పొలాలు దాటిపోతున్నాయి
ఊళ్ళు, ఇళ్ళు చిరునామాలు లేని
ఉత్త చిత్తు కాగితాల్లా ఎగిరిపోతున్నాయి
ఒంటరి మనుషుల్లా వెలగలేని దీప స్తంభాలు
చీకట్లో తలొంచుకు నిలబడ్డాయి
అంతా కాంతి రహితం ..!
నీది నాది అంటూ ఏమీ లేదు
బండి నడిపే వాడు ఏ ప్రాణానికి
పూచీ కానే కాదు
గుప్పెడంత వెలుతురులో
కంటికి కనబడని గమ్యం చేరడానికి
శూన్యంలో హారన్‌తో వెతుకులాట
భూమి బంతిలా బోగీలతో పోటీగా పరిగెడుతున్నట్టు ఊహ
ముందుకు వెళ్తున్నా
కాలం తన అహంతో మళ్ళీ అందర్నీ
వెనక్కు లాక్కుపోతున్నతనం
వాయువేగానికి చిగురుటాకులు తెగిపడుతున్న నిశబ్దం
ప్రయాణం ఆగినప్పుడల్లా
ఆపుదామని ఆలోచన చేసినప్పుడంతా
దేహమూ మనస్సు
ఒకటే కుదుపులు
ఇనుప దారి మీద
అనేకానేక సమూహాల భారం
లోహ సంఘర్షణ
ఏది కఠినం... ఏది సున్నితం
కంకర ఎగిరి పడుతుంది
స్లీపర్లు ఒంగిపోతాయి
బరువు... బరువు...
ఎన్నో వర్ణాల బరువు .. వర్గాల బరువు
రైలు మోస్తుందా.. భూమి మోస్తుందా...
అయోమయం
నమ్మలేం కాని...!
రైల్వే స్టేషన్ ఒక ఉపఖండం
ఆగిన ప్రతి చోటా ఆకలి అరుపులు
తప్పుకుని దారిమ్మని సిగల్ లైటుకు
సైరన్ కూత బెదిరింపు
ట్యాప్ దాహం తీరిక పరిగెత్తే వాళ్ళు
చలిగది నుంచి ప్లాట్ఫామ్‌ని చూసే అసహ్యపు చూపులు
ఇంతా చేసి ఆ చక్రాల కంటిన
నెత్తుటి మరకలు ఎవరూ చూడలేరు
అపరాధుల నిరపరాధుల రక్తం అని వేరే ఏం ఉండవు
అంతా అదే జిగురు తనం!
ఎక్కడో ఓ చోట ప్రయాణం ముగుస్తుంది
రాత్రితో పాటు
చందమామ మాయమై
సూర్యుడు వచ్చే లోపు
దినపత్రిక నిండా రక్తపు మరకలు
అక్షరాల నిండా వికారపు విసుగు
మూసివేయబడుతున్న పత్రిక మడతల మధ్యలో నుంచి
పూలు నలిపేయబడుతున్న చప్పుడు
మెదడు పొరల ఊహల్లో వేయి ఆలోచనలు
ఇకపై ఎప్పుడు రైలు శబ్దం విన్నా
ఆరేళ్ళ పసిపాప
అత్యాచారపు ఆక్రందనలాగానే వినబడుతుంది!

...వి

# తెలుగు సాహిత్యం ని సుసంపన్నం చేసిన సాహితి వేత్త గురజాడ అప్పారావు

**(నేడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా...)**



''దేశమును ప్రేమించుమన్న ,మంచి అన్నది పెంచుమన్నా,వొట్టి మాటలు కట్టి పెట్టవొయి, గట్టి మేలు తల పెట్టవొయి,పాడి పంటలు పొంగి పొరలె దారిలో నువ్వుపాటు పడవొయి,తిండి కలిగితే కండ కలదోయి,కండ కలవాడె మనిసోయి. ఇలాంటి ఎన్నో రచనలు చేసి తెలుగు సాహిత్య రంగంలో తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న సాహితీ కారుడు, దృవతార, గురజాడ అప్పారావు.వీరు1862 సెప్టెంబర్ 21 న జన్మించారు. విశాఖపట్నం జిల్లా యలమంచిలి మండలం రాయవరం గ్రామములో వెంకట రామదాసు, కౌసల్య ద%శ%పతులకు వీరు జన్మించాడు. గొప్ప రచయిత. గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. అతను ప్రజలందరికీ అర్ధమయ్యే జీవ భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు శ్య మలరావు అనే తమ్ముడు ఉన్నాడు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పనిచేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువుకున్నారు. తర్వాత, వారి తండ్రి కాలం చెయ్యటంతో, విజయనగరానికి వచ్చారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొనసాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ సి. చంద్రశేఖర శాస్త్రి ఇతనును చేరదీసి ఉండడానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం. ఆర్. హై స్కూలులో టీచరుగా చేరారు. విజయనగరంలో బి.ఏ చదువుతున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి అతనుకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణస్నేహితులు. ప్రతి ఏటా గురజాడ జన్మదిన వేడుకను రాయవరం ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. 1885లో అప్పారావు అప్పల నరసమ్మ ని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం - ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు. 1887లో మొదటి కుమార్తె ఓలేటి లక్ష్మి నరసమ్మ జన్మించింది. 1890లో కుమారుడు వెంకట రామదాసు, 1902లో రెండవ కుమార్తె పులిగెడ్డ కొండయ్యమ్మ జన్మించింది. అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయనగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివినప్పుడు అందరూ మెచ్చుకున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రేయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పారావును తెలుగులో రచన చేయుడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పరభాషేనని, తన మాతృభాషలో వారు ఇంకా గొప్పగా వ్రాయగలరని అతడన్నాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా అతనిని ఇదే త్రోవలో ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం చేసినప్పుడు, రీవా మహారాణి, అప్పల కొండమాంబ గారికి వ్యక్తిగత కార్యదర్శిగా అప్పారావు నియమితు దయ్యారు. 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరారు. 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కు పదవినీ, 1887లో కళాశాలలో అధ్యాపక పదవినీ నిర్వహించారు. 1886లో రాజా వారి ఆస్థానంలో చేరారు. 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యత్వం లభించింది. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యాశుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు . ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యాశుల్కము, వేశ్యావృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యాశుల్కము తొలి కూర్పును మహారాజా ఆనంద గజపతికి అంకితమిచ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు. 1892లో గురజాడ వారి కన్యాశుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది అని చెప్పవచ్చు. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్యకర్తలను వెదకసాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురుపల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో ప్రకాశిక అన్న పత్రికను మొదలుపెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. అప్పారావు దీన్ని మహారాజా ఆనంద గజపతికి అంకితం ఇచ్చారు. 1909 ఆరోగ్యం కుదుట పడడానికి నీలగిరి కొండల్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కన్యాశుల్కం తిరగ రాసారు. 1910లో రాసిన దేశమును ప్రేమించుమన్నా అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వవిద్యాలయం బోర్డు అఫ్ స్టడీలో నియమించబడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్యపరిషత్తు ప్రారంభించారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటినుండి అనారోగ్యంతో బాధపడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వవిద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ అప్పారావు మరణించారు. 20వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయి గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం నలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో అలనట ఎరగకుండా తలపడ్డారు. గిడుగు వాదనాబలానికి, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగపడ్డాయి. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ గుర్తింపు పొందింది. వీరిని ప్రతీ కవి, రచయిత స్పూర్తి గా తీసుకుని రచనలు చేయాలి. వీరి జీవిత చరిత్ర ని అధ్యయనం చేయాలి. వీరి జయంతి ని సామాజిక దూరం పాటిస్తూనే జరుపుకుందాం. వీరి ని స్మరించుకుందాం.

**రావుల రాజేశం,**
**జమ్మికుంట, కరీంనగర్ జిల్లా..**

## ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలి జిల్లా పరిషత్ చైర్మన్



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల పరిధిలోని కెర్చిపల్లి,రెడ్ల రేపాక గ్రామలలో కొవిడ్-19 వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో వ్యాక్సినేషన్ పూర్తి చేసుకుని కరోనా మహమ్మారి పూర్తిగా తుడిచిపెట్టుకు పోవాలని, గ్రామ ప్రజలందరూ వాక్సినేషన్ వేయించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజ్,ఎంపిడిఓ గీతా రెడ్డి,గ్రామ సర్పంచ్లు మద్దెల మంజుల నాగరాజ్,రేపాక అరుంధతి రమేష్ రెడ్డి,డాక్టర్ సుమన్ కళ్యాణ్,వైద్య సిబ్బంది నాశబోయిన నరసింహ, ఆశలు,అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామ మరియు మండల స్థాయి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణే బిజెపి ధ్యేయం

మధిర సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: మధిర లో బిజెపి కోవిడ్ హెల్త్ వాలెంటీర్స్ సమావేశం జరిగింది,ఈ సమావేశనికి బిజెపి కోవిడ్ హెల్త్ వాలింటర్ల మధిర నియోజకవర్గం కన్వీనర్ చిలువేరు సాంబాశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధిర పట్టణ, రూరల్, మరియు ఎరుపాలెం, మండల ల బిజెపి కోవిడ్ హెల్త్ వాలెంటరీన్ పాల్గొన్నారు.,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఐ కేర్, హాస్పిటల్ %ణతీ% మురళి కృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కోవిడ్



టీకా అందించేలా వాలెంటరీ లందరు మీ మీ ప్రాంతాలలో ప్రజలకు అవగాహనా కల్పంచాలని, అందర్ని టీకా వేసుకునేలా అవగహన కల్పించాలని, కోవిడ్ సోకాకుండా ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి, భౌతికాదురం పాటిస్తూ,తరుచు సబ్బు తో చేతులు కడుగుతూ పరిశుభ్రత పాటించాలని,కోవిడ్ మనకు సోకాకుండా నిరంతరం అప్రమత్తతో ఉండాలని ప్రజలకు సూచన చేశారు. నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజలకు ఉచితంగా వాక్సిన్ అందిచడంలో పట్ల నరేంద్రమోడీ గారికి అభినందనలు తెలియజేస్తూ ప్రజల పక్షాన బిజెపి ప్రభుత్వం ఉన్నది అని అన్నారు. జిల్లా బిజెపి కోవిడ్ హెల్త్ వాలెంటర్స్ కన్వీనర్ జ్వాలా నరసింహారావు గారు పలు సూచనలు వాలింటర్స్ కు అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి దేవరకొండ కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ముప్పాలా చంద్రమౌళి, జిల్లా కార్యవర్గం సభ్యులు కుంచం కృష్ణారావు,బీజేపీ జిల్లా నాయకులు,మరియు రూరల్ మండల ఇంచార్జి,రామిశెట్టి నాగేశ్వరావు,సీనియర్ బిజెపి నాయకులు కొప్పురావూరి రామయోగేశ్వరావు, ఏబీవీపీ డివిజన్ నాయకులు శివరాజు సుమంత్,పట్టణ ప్రధాన కార్యదర్శి వగడాల.నాగేంద్ర బాబు, బియ్యవరపు.రామకృష్ణ, వి ంజారి. ఖాజామియా, బొడ్డు. మాధవసాం౦౦, కరం.నరసింహారావు, బొక్క.రమేష్, %ూ% రామకృష్ణ.తదితరులు పాల్గున్నారు.

## 20వ డివిజన్ లో ఐదు లక్షల వ్యయంతో పహరి గోడ నిర్మాణం



బాలాపూర్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: దశల వారీగా అభివృద్ధి జరుగుతుందని మేయర్ పేర్కొన్నారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కార్పొరేటర్ మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ గాయత్రి నగర్ లో 5 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం కొరకు సోమవారం కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ డిప్యూటీ మేయర్ లు మాట్లాడుతూ... ప్రతి కాలనీలో దశల వారీగా అభివృద్ధి చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ... వర్షాకాలం లో కాలనీవాళ్లు ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్తగా డ్రైనేజ్ మెయిన్ వాల్స్ రిపేర్ వర్కు చేయించడం, అన్ని మెయిన్ వాల్స్ క్లీన్ చేయించిన కార్పొరేషన్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ డి ఈ గోపీనాథ్, ఏ ఈ శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, దిప్ లాల్ చౌహన్, కాలని పెద్దలు ప్రభాకర్, అప్పారావు, నరసింహారెడ్డి, సురేందర్, భరత్, శ్రీనివాస్, రమేష్, వీర్రాజు, ప్రవీణ్ రెడ్డి, వంశి బాబు, మహిళా మణులు, మాలతీ, నలిని, రాజేశ్వరి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది సెప్టెంబర్ 20 : వలిగొండ పట్టణంలోని దేవి శ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. వలిగొండ మండల అధ్యక్షులుగా తుమ్మల వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిలుగా మామిళ్ల రత్నయ్య,అయిటిపాముల రవీంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దేగల పాండు యాదవ్, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్,మండల రైతు కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత రాములు, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,ఎంపీటీసీలు పలుసం రమేష్,నోముల మల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ,నాయకులు ఎడ్ల నిరంజన్ రెడ్డి,మర్రి గోపాల్,నరసింహ,మచ్చ గిరి,మల్లేష్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి,ఆయా గ్రామాలసర్పంచులు, ఎంపిటిసిలు,యూత్ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల పని భారాన్ని తగ్గించండి




జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు రంగంపల్లి నర్సిములు

వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజాపాలన: పంచాయతీ కార్యదర్శుల పని భారాన్ని తగ్గించాలని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు రంగంపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు భాగంలో ధర్నా నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిఎస్ఆర్, ఉపాధి హామీ పనులు వల్ల పని భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ ఆఫీస్ వర్క్, హరితహారం, పరిశుభ్రత, స్మశాన వాటిక, రైతు వేదిక, ఆరోగ్య కేంద్రం, పాఠశాలలు, ఇతరత్రా అంశాల వంటి పనిభారంతో మానసిక వేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రోజుకు 12 గంటల పైన పని చేస్తున్నామని మాకు ఇంకా పని భారం పెంచే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. పనిభారాన్ని సంబంధిత అధికారులు స్పందించి తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు. పని భారాన్ని తగ్గించకపోతే జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. రామక్రిష్ణ, రాములు, కిషన్ రెడ్డి, రాంరెడ్డి సురేష్ గౌడ్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ ఫారూఖ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, జిల్లా అధ్యక్షులు సంజీవ్**




వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజాపాలన : జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్రూం లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, జిల్లా అధ్యక్షులు సంజీవ్ డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తెలంగాణ ఏర్పడి 7 సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో కెసిఆర్ చెప్పిన మాటలు నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయని నాయకులు అన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,అక్రిడేషన్లు ఇవ్వాలని,హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,జర్నలిస్టులపై దాడులను అరికట్టడానికి కఠినమైన చట్టాలను తీసుకురావాలని,కరోనతో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు రామ్ చందర్. చందు, భాస్కర్, శ్రీధర్ నాయక్, వెంకటేష్, నరసింహ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షునిగా మూడవసారి ఎన్నికైన ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు

**మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ చింతలబొగుడ రాజమల్లయ్య**



వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ మున్సిపల్ పట్టణ అధ్యక్షునిగా ముచ్చటగా మూడవసారి ఎన్నికైన దావల్ గారి ప్రభాకర్ రెడ్డికి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ చింతలబొగుడ రాజమల్లయ్య శుభాభివందనాలు తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తేజ ఫంక్షన్ హాల్లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిఆర్ఎస్ కార్యకర్తలందరిని సమన్వయపరుస్తూ సామరస్యంగా అందరితో కలుపుగోలుతనంగా ఉన్నందుకు పట్టణ అధ్యక్ష పదవి మూడవ సారి లభించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాలను తుచ తప్పకుండా అనుసరించే వ్యక్తి అని కొనియాడారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ టిఆర్ఎస్ పార్టీ సమావేశాలను విజయవంతం చేయడంలో దిట్ట అన్నారు. మర్పల్లి మండల అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన నాదిరీగ శ్రీకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యదీక్ష పట్టుదలతో పార్టీ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వర్, మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ముర్తుజా ఆలీ, కొత్తగడి మైనారిటీ సెల్ అధ్యక్షుడు అన్వర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రనుంచి ఎంపిక చేయబడిన ఆదర్శ చెఱకు రైతు మంకెన వెంకటేశ్వర రావు



పాలేరు సెప్టెంబర్బి 18 ప్రజాపాలన( ప్రతినిధి) :మధుకాన్ సుగర్స్ అభ్యుదయ చెఱకు రైతు, శ్రీ మంకెన వెంకటేశ్వర రావు, చెన్నారం వాసిని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు హార్టికల్చర్ అసోసియేషన్ ఆ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన "ఉద్యానవనం సహ వ్యవసాయం లో నీటి ఉత్పాదకతను పెంచస్థానికి విన్నూత విధానాలపై గ్లోబల్ కాన్ఫరెన్స" సందర్భముగా నిర్వహించిన అభ్యుదయ రైతుల ఎంపికలో, తెలంగాణ రాష్ట్రం నుంచి, చెఱకు అభ్యుదయ రైతుగా ఎంపిక చేసినందుకు, మధుకాన్ సుగర్స్ యాజమాన్య మరియు అందరి రైతుల నుండి అభినందనలు తెలియచేస్తున్నాము. శ్రీ మంకిన వెంకటేశ్వర రావు గారు చెఱకు సాగులో ఆధునిక సేద్యపద్ధతులైన, బిందు సేద్యం ఎడంగా జంటచాళ్ళులో నాటడం, చెత్త తగులపెట్టకుండా చేలో పరవటం వంటి మంచి నీటి ఉత్పాదకతను పెంచస్థానికి విన్నూత విధానాల నీటి యాజమాన్య పద్ధతులను అవలంభిస్తూ చెఱకు అధిక దిగుబడులు సాదించినందుకు ఎంపిక చేయబడి, రాజేంద్రనగర్ లో 18.09.2021 న నిర్వహించిన గ్లోబల్ కాన్ఫరెన్స సందర్భముగా సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రనుంచి ఎంపిక చేయబడి, ఆదర్శ చెఱకు రైతు మొమెంటో, సన్మాన పత్రం అందచేశారు.

## ప్రతి డివిజన్లో కరోనా టీకా పై అవగాహన కల్పించాలి



శంఖుస్థాపన చేస్తున్న కార్పోరేటర్

బాలాపూర్:సెప్టెంబర్20,ప్రజాపాలన ప్రతినిధి : కార్పొరేషన్ పరిధిలో 100% వ్యాక్సినేషన్ పూర్తిచేయాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ 31వ, 1వ డివిజన్ లలో ఉచిత కరోనా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం ఆమె మాట్లాడుతూ.... టీకా అందరూ



తప్పక వేసుకొవాలని అన్నారు. మన కార్పొరేషన్ పరిధిలో వంద శాతం వాక్సినేషన్ పూర్తి చేయాలని ప్రతి డివిజన్ లో మూడు రోజుల పాటు కరోనా టీకా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి కార్పొరేటర్ వాళ్ళ డివిజన్ల కాలనీలో ప్రజలందరికీ కరోనా టీకా పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అదే విధంగా 19 వ డివిజన్ కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారి, కాలని అసోసియేషన్ వాళ్లతో కలిసి కార్పొరేషన్ మేయర్ గాయత్రి హిల్స్ కాలనిలో డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... కాలనీ వాసులకు ఉచిత కరోనా టీకా వేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, రామోజీ అమిత శ్రీశైలం చారి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కార్పొరేషన్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, డాక్టర్ శ్రీనివాస్, ఏ ఎన్ ఎం, సిస్టర్స్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ లడ్డు దక్కించుకున్న వారికి శుభాకాంక్షలు... మంత్రి



బాలాపూర్సెప్టెంబర్20,ప్రజాపాలన (ప్రతినిధి) : ప్రపంచవ్యాప్తంగా విశిష్టమైన చరిత్ర ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేషు లడ్డు ను వేలం పాటలో కైవసం చేసుకున్న నాదర్గుల్ నివాసి మర్రి శశాంక్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ పొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు సోమవారం నాడు బషీర్ బాగ్ లోని విద్యా శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ని కలిసి బాలాపూర్ మహా గణనాథుని లడ్డు ప్రసాదాన్ని అందజేసారు. ఈ సందర్భంగా వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు టిఆర్ఎస్ నాయకులు చిట్టెపు మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కోవిడ్ టీకాలు వేయించుకోవాలి



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్20 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపాల్టీ 9 వార్డ్ ఎంబి ఆర్ నగర్ లో సాయి తేజ కాలేజ్ గ్రౌండ్ లో సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిష్నర్ జయంత్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ నల్లబోలు మమత శ్రీనివాస్ రెడ్డి, భర్ల మంగ జగదీష్ చేతుల మీదుగా కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లబోలు మమత మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మి డి నరసింహ్మా రెడ్డి, గుండ్ల పల్లి మహావీర్ రెడ్డి, కానుగుల మహేష్. ప్రభుత్వ హాస్పిటల్ మేరీ సిస్టర్, మున్సిపల్ ఆఫీసర్ అశోక్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



## మురికి కాలువ నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తొలగించాలి: జిల్లా కలెక్టర్ కు నక్క జీవన్ వినతిపత్రం

జగిత్యాల, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని 12 వార్డు గాంధీనగర్ లో మురికి కలువా నిర్మాణం చేపట్టి ఇతర సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్ జిల్లా కలెక్టర్ రవిని కోరారు. ఈ మేరకు కౌన్సిలర్ జీవన్ సరిత సోమవారం వార్డుకు సంబంధించిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రం కలెక్టరేట్ ఏఓ కు జీవన్ మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావులు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల నిజామాబాదు ప్రధాన జాతీయ రహదారి కుడివైపున గల నాలాకు వివిధ ప్రాంతాల్లోని మురుగు నీరు చేరి గాంధీనగర్ నాలా సరిగ లేకపోవడంతో మురికినీరు ఇండ్ల ప్రాంతంలోకి చేరి తాగునీటిని కలుషితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వరద నీరు ఇండ్లలోకి చేరి దుర్వాసనతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని చింతకుంట చెరువు నుంచి గంజ్ నాలా వరకు పట్టణ ప్రగతి నిధులతో శాశ్వతంగా నాలా నిర్మాణం చేపట్టాలని కోరారు. మంచినీళ్ల భావి నుండి చలిగల్ వరకు డివైడర్లు లేక పోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఈ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్స్ తో కూడిన డివైడర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతిపత్రంలో వివరించారు. ఈ సమస్యలపై పలుసార్లు మంత్రులు కేటీఆర్ కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రావణి కమిషనర్ కు విన్నవించిన ప్రయోజనం లేదని ఇకనైనా సమస్యను మీరే పరిష్కరించాలని కోరారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## 27 న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయండి: అఖిలపక్షం



మధిర సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈ నెల 27 వ తారీఖున జరిగే భారత బంద్ ను జయప్రదం చేయాలని స్థానిక సిపిఎం పార్టీ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని, గ్యాస్ డీజిల్ ,పెట్రోల్ ధరలను తగ్గించాలని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకాలను నిలిపివేయాలని కార్మిక వ్యతిరేకంగా ఉన్న కోడులను రద్దు చేయాలని , తదితర డిమాండ్లతో జరిగే భారత్ బంద్ ను జయప్రద కోరుతూ మధిరలో వ్యాపారవర్గాలు, కార్మికులు ఉద్యోగ, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రైవేట్రంగ సంస్థలు, సంఘటిత అసంఘటిత కార్మికులు , అఖిలపక్షం నాయకులు ,తదితరులు ఈ బంద్ లో పాల్గొనాలని తెలిపారు . భారత బంద్ కు సన్నాహకంగా 25 వ తారీఖు న సాయంత్రం జరిగే మోటార్ సైకిల్ ర్యాలీలో కూడా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అఖిలపక్షం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి శీలం నర్సింహారావు , టౌన్ కమిటీ సభ్యులు తేలప్రోలు రాధాకృష్ణ ,పడకంటి మురళి, పి.వెంకట్రావ్ ,వి.మధు , %ఎ%. ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ కె బాజీ ,ఆదిమూల శ్రీనివాసరావు , సిపిఐ నాయకులు చావా వెంకటేశ్వరరావు ,పెరుమాళ్లపల్లె ప్రకాశ్రావు ,మంగళగిరి రామాంజినేయులు, టిడిపి నాయకులు %ఎ%పుల్లారావు ,గడ్డం మల్లిఖార్జునరావు , అఖిలపక్షం నాయకులు ,కార్మిక సంఘాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు .

## కేయంస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహింపట్నం అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షుడు తుర్కాయంజల్ మున్సుల్ వినాయక చవితి నిమర్జనాన్ని పురస్కరించుకొని తుర్కయాంజల్ మసాబ్ చెరువు వద్ద కేయంస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రాచకొండ సి.పి మహేష్‌భగవత్ ,అధిబట్ల సి.ఐ నరేందర్‌రెడ్డి , ఆధిబట్ల ఎస్.ఐ సురేష్ ,మున్సిపల్ కమిషనర్ దేవేందర్‌రెడ్డి , వనస్థలిపురం ట్రాఫిక్ సి.ఐ రంగనాయక్ , మున్సిపల్ చైర్ పర్సన్ మల్రెడ్డిఅనురాధరాంరెడ్డి మరియు కౌన్సిలర్స్ గార్ల చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.

## ఎర్రబెల్లి గూడెం, తండాలా రైతులకు అందుబాటులో రైతు నేస్తం ఫర్టిలైజర్ ప్రారంభం ఏవో రవీందర్ రెడ్డి



నెల్లికుదురు సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామం లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతునేస్తం ఫర్టిలైజర్ షాప్ ను ప్రారంభించారు ఏవో రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎర్రబెల్లి గూడెం చుట్టుప్రక్కల తండాల్లోరైతులకు అందుబాటులో, వ్యవసాయ సంబంధిత ఎరువుల పంటపురుగుల మందులు నాణ్యమైన విత్తనాలు ప్రజలకు అందుబాటు ధరలో లభ్యమవుతాయని తెలిపారు, రైతు నేస్తం యాజమాని గుగులోత్ బిక్షపతి ఆధ్వర్యంలో తమ కుటుంబ సభ్యులతో అందరితో షాప్ ఓపెనింగ్ చేశారు ఈ కార్యక్రమంలో బడి తండా సర్పంచ్ గూగులోత్ నరేష్ మీట్య తండా సర్పంచ్ బానోతు నరేష్ సౌమ్య తండా సర్పంచ్ మంగ్య మార్కెట్ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షలకు గణనాథుని లడ్డు కైవసం చేసుకున్న కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు



బాలాపూర్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: నాదర్గుల్ గణనాథుని వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులందరు విగ్నేశ్వరుని నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బిజెపి బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన లడ్డు వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో లడ్డు వేలం పాటలో పాల్గొని ఐదు లక్షల రూపాయలకు కైవసం చేసుకున్న బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి. యూత్ సభ్యులందరూ శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదం అందజేశారు. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... వేలంపాటలో ఆ గణనాథుని లడ్డు ప్రసాదం తీసుకోవడవల్ల ఆనందంగా సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు ఉండాలని దేవదేవుని వేడుకున్నారు. వెంకట్ రెడ్డి నిర్మల దంపతులు కలిసి మహేశ్వరం నియోజకవర్గానికి 2023 సం..లో రాబోయే ఎమ్మెల్యే అత్యధిక మెజారిటీతో గెలవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ కు బహుమానంగా అందజేస్తామని చెప్పారు.

## మెరుగు నరేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు నాయకులు



మేడిపల్లి, సెప్టెంబర్20 (ప్రజాపాలన ప్రతినిధి) : కీసరగుట్టలోని శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ట్రస్ట్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని, నూతన కమిటీ సభ్యులు మెరుగు నరేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు బచ్చ రాజు, కొల్తూరు మహేష్, కౌడే పోచయ్య, మద్ది యుగేందర్ రెడ్డి, ఎన్. మధుసూదన్ రెడ్డి, నాయకులు పప్పుల అంజిరెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, లేతకుల రఘుపతి రెడ్డి, వీరమల్ల సత్యనారాయణ, టి. శ్రీధర్ రెడ్డి, బొడిగే కృష్ణా గౌడ్ తదితరులు.

## ఘణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి



బీరుపూర్, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై ఘననాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నాదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మరమేష్ కోల్వాయి సింగిల్ విండో చేర్మేన్ పొలుసాని నవీన్ రావు సర్పంచ్ గుడిసె శ్రీమతి కోల్వాయి ఎంపీటీసీ రంగు లక్ష్మణ్ తుంగూర్ ఎంపీటీసీ అడేపు మల్లేశ్వరితిరుపతి బీరుపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేరుపూరి సుభాష్ సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోంద్ర రాంచంద్రారెడ్డి కాంగ్రెసు పార్టీ ప్రచార కమిటి అధ్యక్షుడు గుడిసె జితేందర్ యాదవ్ నారపాక కమాలకర్ ఏనుగు జోగిరెడ్డి ఉప సర్పంచ్ పూదూరి రమేష్ మరియు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బిసి కమిషన్ ఛైర్మన్ కు శుభాకాంక్షలు: మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



హైదరాబాద్ సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ బిసి కమీషన్ చైర్మన్ గా నియమితులైన శ్రీ వకుళ భరణం కృష్ణమోహన్ ను మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య బిసి కమిషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు అందజేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సొంటి నాగరాజు, పితాని ప్రసాద్, హేమంత్ తదితరులు తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారన్నారు.

## నూరు శాతం వ్యాక్సినేషన్ పూర్తిచేసిన సైదల్లిపురం గ్రామపంచాయతీ



మధిర సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం సైదల్లిపురం గ్రామంలో లో కరోనా కేసులు ఎక్కువగా వచ్చినవి ఒక్క మరణం కూడా లేకుండా, బ్లాక్ ఫంగస్ వచ్చినా కూడా మరణం లేని గ్రామం సైదల్లిపురం మరియు నూరు శాతం వ్యాక్సినేషన్ పూర్తిచేసిన గ్రామపంచాయతీ సైదల్లిపురం ఖమ్మం జిల్లా మొత్తంలో మొదటి గా వ్యాక్సిన్ పూర్తి చేసింది సైదల్లి పురం గ్రామపంచాయతీ దీనికి గ్రామ సర్పంచ్ హెల్త్ డిపార్ట్మెంట్,%వీ.ఐ.ా జు.ా.=.ఐ% హెల్త్ వర్కర్స్,%ూ.చీ.వీ% వారి సహకారంతో పూర్తి చేసినారు..గ్రామ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు హర్షం వ్యక్తం చేశారు.

## జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం..

### టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ యాదవ్




మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రజాపాలన: జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని టీడబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జే ఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ఫ్లకార్డులతో నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం చేయాలని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్ లందరికి ఇళ్ళు లేదా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ,విలేఖరు లందిరికి చిన్న,పెద్ద పేపర్ అనే తేడా లేకుండా అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ ల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని అన్నారు. కరోనా పాజిటివ్ వచ్చిన జర్నలిస్ట్ లకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని, కరోనాతో చనిపోయిన జర్నలిస్ట్ లకు రూ.25 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలని తెలిపారు. .జర్నలిస్ట్ లకు రక్షణ కలిపిస్తూ,మీడియా అకాడమీ కి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ సభ్యులు చింతకింది మధు సూధన్, మిట్టపల్లి మధు,జిల్లా ఉపాధ్యక్షులు అత్తె సాగర్, సబ్బని భాస్కర్, గొర్రె లక్ష్మణ్, రాజేష్, గోపతి సత్యం, సమ్మయ్య,గోపి, నరేష్, సుమన్, సురేష్, వంశీ, సతీష్ లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై సీపీఎం నిరంతరం పోరాటం



ఇబ్రహింపట్నం, సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండ రావిరాల సర్వే నెంబర్ 293 భూమిసర్వే చేస్తున్న అధికారులు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేసి ప్రభుత్వ భూమిని కబ్జా దారి నుండి రక్షించాలని, కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసినందున అధికారులు స్పందించి సర్వే చేయడానికి ఒక కమిటీని నియమించి సోమవారం రోజు సర్వేయరు రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో ఐదు మంది సర్వేయర్లు ఇబ్రహీంపట్నం, యాచారం, అబ్దుల్లాపూర్ మెట్ లలో కలసి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలు పారదర్శకంగా , చేసి భూ కబ్జాదారులు నుంచి ప్రభుత్వ భూమిని బయటకు తీసి గతంలో ఇందిరమ్మ ఇళ్ల కింద సర్టిఫికెట్ ఇచ్చిన వారికి, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి ఈ నరసింహ్మా డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా



కూకట్ పల్లి, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా జర్నలిస్టుల డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టి డబ్ల్యూజె ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన బ్యానర్లు, ప్లకార్డులను ప్రదర్శిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వక్తం చేశారు. ముఖ్యంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు లేదా ఇళ్ళస్థలాలివ్వాలని ఎన్నోరోజులుగా అడుగుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. చాలా మంది జర్నలిస్టులు సొంత ఇళ్ళు లేక అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో నతమతమవుతున్నారని అన్నారు. విలేకరిగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ అక్రిటేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఇందులో భాగంగా జర్నలిస్టు తీన్మార్ మల్లన్న పై పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కరోనాతో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. కరోనా పాజిటివ్ ఉన్న జర్నలిస్టులకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా చిన్న పత్రికలు, కేబుల్ టీవీ, వెబ్ చానళ్ళను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని వారు కోరారు. రాష్ట్రస్థాయి మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. మీడియా అకాడమీకి బడ్జెట్ పెంచాలని, సమాచార శాఖకు పూర్తి స్థాయి కమీషనర్ నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూ జె) జాతీయ కౌన్సిల్ సభ్యులు మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బెలిదే అశోక్ గుప్తా, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎంపల్లి పద్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి యవాపురం రవి, జిల్లా కోశాధికారి మండపాక కళ్యాణ చక్రవర్తి, కూకట్ పల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎం.మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. శ్రావణ్ కుమార్, ట్రెజరర్ హెచ్.నరేష్, యూనియన్ సభ్యులు డి.విజయ్, శ్యామ్ సుందర్, ఆకుల సుధాకర్, లక్ష్మణాచారి, రాజు రెడ్డి, బి.ఎస్. శివకుమార్, చంద్రకాంత్,రవీందర్, వెంకటేష్ .కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీది అశోక్, ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు బూర శ్రీధర్, ప్రధాన కార్యదర్శి యాట రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పటేల్ నరసింహ, సహాయ కార్యదర్శి టి. రమేష్, గుమ్మడి హరిప్రసాద్ జిల్లా మహిళా నాయకురాలు హనుమాన్ రాజ మణి, ఈ. మంజుల, ఎం. రజిని, గుమ్మడి రోజారాణి, వట్టిపల్లి సురేష్, పరశురాం యం. విష్ణు మోహన్, కోట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.





తెరాస నూతన సంస్థాగత కమిటీల నియామకాలలో భాగంగా అమీర్ పేట్ డివిజన్ తెరాస సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమైన మాజీ కార్పొరేటర్ శేషుకుమారి.

## ఘనంగా వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవం




మేడిపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ న్యూ శ్రీ సాయి నగర్ కాలనీలో నెలకొల్పిన గణేష్ నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. కంది వినోద్ కుమార్ మిత్ర బృందం పది రోజులపాటు భక్తిశ్రద్ధలతో గణనాథుడి పూజా కార్యక్రమాలు నిత్యం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు, మేళతాళాలతో ఆదివారం నాడు పీర్జాదిగూడ శ్రీ సాయి నగర్ కాలనీ లో నెలకొల్పిన గణనాథుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత కంది వినోద్ కుమార్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రలో కంది వినోద్ కుమార్, మల్లికార్జున, రాజు శ్రీనివాస్ ,నరేష్ కుమార్, యు .నరేష్ , సంతోష్ మహిపాల్ రెడ్డి , ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆక్సిజన్ ప్లాంట్ పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి:జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి

మంచిర్యాల, సెప్టెంబర్ 20, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవరణలో ఏర్పాటు చేయనున్న ఆక్సిజన్ ప్లాంట్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించేందుకు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టి.ఎన్.ఎం.ఐ.డి.సి. ఆధ్వర్యంలో చేపట్టిన ఆక్సిజన్ ప్లాంట్ను త్వరగా ప్రారంభించి సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్లాంట్ ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుచున్న మరమ్మత్తు పనులు, వివిధ వార్డులను పరిశీలించారు. జిల్లా నలుమూలల నుండి ఆసుపత్రికి వచ్చే బాధితులతో స్నేహ పూర్వకంగా మెదులుతూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి ఆవరణలో కొవిడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా? అరవింద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ ఎస్టీ కాలనీలో అన్నదానం ప్రారంభించిన ఎస్సై కొండలరావు



బోనకల్,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలో ఎస్టీ కాలనీలో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమము బోనకల్ ఎస్ ఐ కొండలరావు ప్రారంభించారు. అనంతరం ఎస్ ఐ కొండల్ రావు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం ప్రారంభించి దేవుని సన్నిధిలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా దైవచింతన మనసు ప్రశాంతత కలుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కరోనా నిబంధనలు పాటిస్తూ విధిగా మాస్కులు ధరించాలని తగు విధాలుగా జాగ్రత్త పడాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కొండల్ రావు,ఎ ఎస్ ఐ వెంకట్ నారాయణ, బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, బోనకల్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బోనకల్ మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, బోనకల్ గ్రామ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పేద కుటుంబం పై పిడుగుపాటు





## భార్య,కొడుకు మృతి చికిత్స పొందుతున్న భర్త మంచిర్యాల జిల్లాలో విషాదం

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్20, ప్రజాపాలన.ప్రకృతి ప్రకోపానికి కుటుంబం బలైపోయింది. బాబుకు ఆరోగ్యం బాలేదని ఆస్పత్రికి తీసుకెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనంపై పిడుగు పడటంతో తల్లి కొడుకు మృతి చెందగా తండ్రి కొన ఊపిరి తో ప్రభుత్వ ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు. నడిరోడ్డుపై విగతజీవులుగా పడి ఉన్న తల్లి కొడుకు, తీవ్రగాయాలతో కొనఊపిరి తో కొట్టుకుంటున్న కుటుంబ పెద్ద ఈదృశ్యాలు చూపరుల మనసును కలచివేశాయి. పాప కోసం జోరువానలో బయటికొచ్చి పిడుగుపాటుకి గురై మృతి చెందడం జిల్లా లో విషాదం నెలకొంది. . వివరాల్లోకి వెళ్తే... పెద్ద పల్లి జిల్లాలోని సుందిళ్ళ కు చెందిన భార్య భర్తలు అందే వెంకటేశ్, మౌనికలు గత మూడేళ్ళుగా సిసిసి నస్పూర్ లో వుంటున్నారు. వెంకటేష్ ప్రయివేట్ డ్రైవర్ గా పని చేస్తుంటే మౌనిక గృహిణి గా కుటుంబం వెళ్ళదీస్తుంది. వీరికి ఎనిమిది నెలల బాబు శ్రేయాన్ ఉన్నాడు. బాబు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంటే చికిత్స నిమిత్తం సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువచ్చారు , ఆస్పత్రిలో చూపించుకుని మోటార్ సైకిల్ పై ఇంటికి వెళుచుఃడగా ప్రయాణిస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం వచ్చింది. జిల్లా కేంద్రం లోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై వారి మోటార్ సైకిల్ ప్రయాణిస్తున్న సమయంలో వీరి పై పిడుగు పడింది , దీంతో మోటార్ సైకిల్ పై ఉన్న వారు చెల్లా చెదురుగా పడి పోగా మౌనిక(28) అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోగా వారి కుమారుడుని స్థానికులు ఆస్పత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందాడు , వెంకటేష్ ను పోలీస్ లు ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు.

### సంఘటన వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్

జిల్లా కేంద్రంలో పిడుగు పాటు సంఘటన పై జిల్లా కలెక్టర్ భారతీ హొళీ కేరీ స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. మృతదేహాలను పరిశీలించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేష్ కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు.

## యల్ ఈ ఓ కార్యాలయం ముందు ధర్నా: ఐ ఎఫ్ టి యు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా లేబర్ డిపార్ట్ మెంట్ ల ముందు ధర్నా నిర్వహించాలని నిర్ణయం మేరకు ఈ రోజు కొత్తగూడెం లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ ఎల్ ఈ ఓ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ధర్నా ఎల్ ఈ ఓ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి షేక్,యాకుబ్ షావలి పాల్గొనిమాట్లాడుతూదేశకార్మికవర్గం పోరాడిసాధించుకున్న కార్మికహక్కులను కాలరాచే చర్యల్లో భాగంగా ఎనిమిది గంటల పనిస్థానంలో 12 గంటలపని జీతభత్యాలుమెరుగైన జీవనసాధనకు ఒకఆయుధం, ఈసమ్మె హక్కు పైమోడీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది పరిశ్రమల మూసివేత సులభతరం చేయడంలో భాగంగా చర్యలు చేపట్టింది. మానిటైజేషన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులు అమ్మకాలను నిలిపివేయాలి. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీక రించరాదు. కార్మికవర్గానికి కష్టతరమైన నాలుగు లేబర్ కోడ్స్ ను నిలిపివేయాలి రూల్స్ నురాష్ట్ర ప్రభుత్వం ఫ్రేమ్ చేయరాదు. రైతాంగానికి ఉరి తాల్లుబిగించేమూడు వ్యవసాయ చట్టాలనువిద్యుత్ బిల్లునురద్దు చేయాలి. కనిసమద్ధతుధర (మినిమంసపోర్ట్ ప్రైస్ (ఏం ఎస్ పి) చట్టబద్ధం చేయాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్, రెగ్యులర్ మరియు అసంఘటిత కార్మిక వర్గానికి సామాజిక భద్రత కల్పించాలి. స్కీమ్ వర్కర్స్ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరా క్రాంతి పథకం (ఐకేపి)కస్తూరిబా బాలికల విద్యాలయం (కేజీబీవీ) సర్వ శిక్ష అభియాన్ కార్మికులు ఉపాధి కార్మికులు, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రమేష్, మధుసూదన్ రెడ్డి, మల్సూర్, గౌస్ రమేష్ రాణి రమణ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## తండా వాసుల సమస్యలపై పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్య వైఖరి



నెల్లికుదురు, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని కాస్యతండా గ్రామపంచాయతీ లో సింగల్ యూస్ ప్లాస్టిక్ ఒక సారి వాడే ప్లాస్టిక్ (ఎస్ యూ పి)నిర్మూలన గ్రామ సభ స్థానిక సర్పంచ్ బానోత్ బుజ్జి వెంకన్న అధ్యక్షన జరిగిన గ్రామసభలో రసాబస చోటుచేసుకుంది. గ్రామసభకు ముందస్తు సమాచారం ఇవ్వక పోవడమే గాక,పంచాయతీ కార్యదర్శి చందన అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తులు ఆరోపించారు. తండాలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందని మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించకుండా,గ్రామపంచాయతీకి రాకుండా విధులు ఎలా నిర్వహిస్తారని ఆరోపించారు. తమతండా సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి యొక్క నిర్లక్ష్య వైఖరి మార్చుకోవాలని గ్రామాభివృద్ధిలో తమ విధులు సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాగా ఈ విషయం తెలుసుకున్న ఎస్సై పత్తిపాక జితేందర్ గ్రామపంచాయతీ చేరుకొని వివరాలు సేకరించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి చందనను వివరణ కోరగా కొంతమంది కావాలని పనికట్టుకొని తనపై ఆరోపణలు చేస్తున్నారని,వారితో నాకు ఇబ్బంది ఉందనివివరించారు.

## ఘనంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండా పండుగ



మేడిపల్లి, సెప్టెంబర్20 (ప్రజాపాలన ప్రతినిధి) : వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కల్పన గాయత్రి నాయకత్వంలో రాజన్న యాదిలో జెండా పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ద:ఁ ు ల ు గా మల్కాజిగిరి పార్లమెంట్ వైయస్సార్ తెలంగాణ పార్టీ కన్వీనర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు ఉప్పల్లోని ఇందిరా గాంధీ బొమ్మ వద్ద మరియు హైకోర్టు కాలనీలో పార్టీ నాయకులతో కలిసి పార్టీ కన్వీనర్ సురేష్ రెడ్డి,కార్యవర్గ సభ్యురాలు కల్పన గాయత్రి వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమ పోరాటాలు ఎన్నో చేస్తుందని, మహిళలకు రావలసిన సంక్షేమ పథకాలు, 108, వృద్ధులకు పెన్షన్లు లాంటివి ఎన్నో సంక్షేమ పథకాలు కుంటూ పడ్డాయని తెలిపారు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కల్పన గాయత్రి మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజా సంక్షేమ పాలన కోసం ఉద్యమించే పార్టీ వైయస్సార్ తెలంగాణ పార్టీ తెలిపారు.ప్రజా సంక్షేమం కోసం అధికార పక్షానికి ప్రతిపక్షంగా నిలిచే ఏకైక పార్టీ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తొలి మహిళా ముఖ్యమంత్రి వైఎస్ షర్మిలమ్మ అని ప్రజలు నమ్ముతున్నారని వారు విశ్వసించారు. ఈ కార్యక్రమంలో పంగ యాదగిరి రెడ్డి, జయరాజ్, నవీన్ పాకాల దానియేలు,ఫ్రాన్సిన్,శ్రీనివాన్ ప్రకాష్,సంతోష్,ప్రవీణ్,ఝాన్సీ, శిల్ప ,రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి కబ్జా చేశారు

### వారి పై చర్యలు తీసుకోని భూమి కి రక్షణ కల్పించాలి మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్న బాధితులు



బెల్లంపల్లి , సెప్టెంబర్20, ప్రజాపాలన:. బెల్లంపల్లి పట్టణంలో కన్నలలో ని సర్వే నంబర్ 112 లో గల గాండ్ల లక్ష్మి కి చెందిన 4 ఎకరాల లావాణి పట్టా భూమిని కొందరు కబ్జా చేస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని , వారి పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ బాధితులు సోమవారం మీడియా ముందుకు వచ్చారు. బాధిత లక్ష్మీ కుటుంబ సభ్యులు గాండ్ల రమేష్ , మహేష్ లు మాట్లాడుతూ సర్వే నెంబర్ 112 లో 4 ఎకరాల భూమిని 1980 సం. నుండి సాగు చేసుకొంటూ, జీవుస్తున్నామని పేర్కొన్నారు. ,ఇటీవల పట్టణం లోని గాంధీనగర్ చెందన ముగ్గురు తమ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. లావాణి పట్టా భూమిని అమ్మడం,కోనడం నెరమైనప్పటికి ,తప్పుడు పాత్రలు సృష్టించి, ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కబ్జాదారుల నుంచి తమకు, భూమికి రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించాలని కోరారు. భూమికి సంబంధించి పూర్తి పత్రాలు, హక్కులు తమకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు.



# ‘లీడర్’ డైలాగ్ నుంచి ‘లవ్ స్టోరీ’ పుట్టింది: శేఖర్ కమ్ముల

టాలీవుడ్ దర్శకులలో శేఖర్ కమ్ముల స్థానం ప్రత్యేకం. కథాకథనాలపై ఆయనకి మంచి పట్టు ఉంది .. సంగీతంపై మంచి అవగాహన ఉంది. పాత్రలను ఆయన తెరపై ఆవిష్కరించే తీరు సహజంగా ఉంటుంది. ఈ కారణంగానే ఆయన సినిమాలు అన్నివర్గాల ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అవుతుంటాయి. ఆయన తాజా చిత్రమైన ‘లవ్ స్టోరీ’ సినిమా ఈ నెల 24వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో శేఖర్ కమ్ముల మాట్లాడుతూ ఈ సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి చిరంజీవిగారు రావడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఆయన చెప్పిన మాటలు మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఈ సినిమా టీమ్ అంతా కూడా ఆయనకి కృతజ్ఞతలు తెలుపుకుంటోంది. ఇక అసలు ఈ ఫంక్షన్ కి ఆమిర్ ఖాన్ వస్తారని నేను ఊహించలేదు. ఒక ఇంటర్నేషనల్ స్టార్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఆమిర్ ఖాన్ గారు చేసిన సినిమాలు .. నేను చేసిన సినిమాలు చూస్తూ వెళితే మా సినిమాల మధ్య ఎక్కడో తెలియని ఒక కనెక్షన్ ఉందనిపించింది. ఆమిర్ ఖాన్ చేసిన ‘సత్యమేవ జయతే’ చూసినప్పుడు ఆయనలా ఈ సొసైటీ గురించి ఎవరూ ఆలోచించలేరని అనిపించింది. నేను ఫిల్మ్ స్కూల్ నుంచి వచ్చాను .. నా సినిమాల ద్వారా మంచి చెప్పడానికి నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. ‘లీడర్’ సినిమాలో నేను ఒక డైలాగ్ రాశాను .. అరవై ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా ‘కుల వివక్ష’ ఉందని. ఆ డైలాగ్ నుంచి పుట్టిన కథనే ‘లవ్ స్టోరీ’. ఈ సినిమా షూటింగు సమయంలో కరోనా ఫస్టు వేవ్ .. రిలీజ్ చేయాలనుకున్నప్పుడు సెకండ్ వేవ్ వచ్చాయి. అయినా టీమ్ అంతా కూడా ఎంతో అంకితభావంతో వర్క్ చేస్తూ వెళ్లింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ సినిమాను థియేటర్లలోనే రిలీజ్ చేయాలనే నిర్ణయంతో ఉన్న నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమాను థియేటర్లలో చూడండి .. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది” అని చెప్పుకొచ్చారు. ఇక సాయిపల్లవి మాట్లాడుతూ .. “నాకు చిరంజీవిగారి డాన్సులంటే ఎంతో ఇష్టం .. అలాంటిది ఆయన నా డాన్సును మెచ్చుకోవడం ఎంతో ఆనందంగా



అనిపిస్తోంది. ఆమిర్ ఖాన్ గారు వస్తారని నేను ఎంతమాత్రం అనుకోలేదు. నా కళ్లను నేను నమ్మలేకపోతున్నాను. శేఖర్ కమ్ములగారు ఈ పాత్రను నేను చేయగలనని అనుకోవడమే గొప్ప విషయం. ఆయనతో నాకు ఇది రెండో సినిమా .. ఈ టీమ్ తో మరో సినిమా చేయాలనుంది. నాగచైతన్య వండర్ఫుల్ కో స్టార్ .. ఆయనతో కలిసి నటించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఈ సినిమాలోనూ ఒక సందేశం ఉంది .. అమ్మాయిలంతా తమని తాము ప్రశ్నించుకుంటూ ఇంటికి వెళతారు’’ అంటూ చెప్పుకొచ్చింది.

## నితిన్ లవ్ స్టోరీలు పక్కన పట్టేసినట్టేనా?



టాలీవుడ్లోని హ్యాండ్సమ్ హీరోల్లో నితిన్ ఒకరిగా కనిపిస్తాడు. నితిన్ టీనేజ్ లోనే హీరోగా ఎంట్రీ ఇచ్చేశాడు. ప్రేమకథలతోనే ఆయన ప్రయాణం మొదలైంది. ‘జయం’ సినిమా చూసిన వాళ్లంతా తెలుగు తెరకి మంచి లవర్ బాయ్ దొరికాడని అనుకున్నారు. చక్కని కనుముక్కుతీరుతో కుర్రాడు కుదురుగా కనిపించడంతో వరుసగా ప్రేమకథలే వచ్చిపడ్డాయి. అవే యూత్ లో ఆయనకి ఎక్కువ క్రేజ్ ను తెచ్చిపెట్టాయి. అందగాడు కావడంతో అమ్మాయిల్లో ఫాలోయింగ్ కూడా బాగా ఉండేది. నితిన్ కి కూడా వరుస పరాజయాలు తప్పలేదు. ఆ సమయంలో ఆయనను ఆదుకున్నవి కూడా ప్రేమకథలే. ‘గుండెజారి గల్లంతయ్యిందే’ .. ‘ఇష్క్’ వంటి ప్రేమకథలు మళ్లీ కొత్త ఉత్సాహంతో ఆయన కెరియర్ ను ముందుకు పరుగులు తీయించాయి. నితిన్ తరువాత ఇండస్ట్రీకి చాలామంది కుర్రహీరోలు వచ్చారు. వాళ్ల పోటీని తట్టుకుని నితిన్ నిలబడటానికి కారణం కూడా ఆయన చేస్తూ వచ్చిన ప్రేమకథలే. నితిన్ ను చూస్తే ఇంకా ప్రేమకథలే చేస్తున్నాడని అనిపించదు. అందుకు కారణం ఆయన ఇంకా లేతగా .. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చిన కుర్రాడిలా అనిపించడమే. అయితే నితిన్ మాత్రం ఇకపై లవ్ స్టోరీస్ చేయనని చెప్పి ఈ మధ్య ఒక స్టేజ్ పై చెప్పాడు. “సీనియర్ హీరోలే రొమాంటిక్ పాత్రలు చేయడానికి ఉత్సాహపడుతుంటే ఈ అబ్బాయేంటి ఇంతమాట అనేశాడు” అని అంతా అనుకున్నారు. ఏదో ఫ్లోలో అనేసి ఉంటాడని చెప్పుకున్నారు. కానీ చూస్తుంటే నితిన్ నిజంగానే పేమకథలను పక్కన పెట్టేసినట్టుగా అనిపిస్తోంది .. కనిపిస్తోంది. ఇప్పుడు ఆయన సెట్ చేసుకుంటూ వెళుతున్న ప్రాజెక్టులను చూస్తుంటే ఈ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం బలంగానే కనిపిస్తోంది. నితిన్ తాజా చిత్రంగా ‘మాచర్ల నియోజక వర్గం’ సినిమా రూపొందుతోంది. ఇది పూర్తిగా యాక్షన్ సినిమా. రాజకీయాల నేపథ్యంలో నడిచే మాస యాక్షన్ మూవీ. ఫస్టు పోస్టర్ తోనే ఈ విషయం అర్థమైపోయింది. ఇక తరువాత నితిన్ .. వక్కంతం వంశీ దర్శకత్వంలో ఒక సినిమా చేయనున్నాడు. అది కూడా యాక్షన్ పాళ్లు ఎక్కువున్న సినిమానే. ఆయన హోల్డ్ లో పెట్టిన ‘పవర్ పేట’ కూడా మాస్ అంశాలు పుష్కలంగా ఉన్న యాక్షన్ సినిమానే. నితిన్ ఇప్పటికీ చాక్లెట్ బాయ్ లనే కనిపిస్తూ ఉంటాడు గనుక అడపా దడపా యాక్షన్ సినిమాల వైపు వెళ్లినా .. కొంతకాలం పాటు లవ్ స్టోరీస్ చేస్తేనే బాగుంటుందనే అభిప్రాయాన్ని అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.

## క్యూట్ హీరోయిన్ వెంటపడుతున్న నిర్మాత వారసుడు!

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు కుటుంబం నుంచి ఒక హీరో ఇప్పుడు పరిశ్రమలో ప్రవేశిస్తుండడం హాట్ టాపిక్ గా మారింది. అతడి పేరు ఆశిష్. దిల్ రాజు సోదరుడు శిరీష్ తనయుడు. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ రౌడీ బాయ్స్ లో అతడు నటిస్తున్నాడు. ఇంతకుముందు ఫస్ట్ లుక్ విడుదలైంది. ఈ పోస్టర్ లో ఆశిష్ హీరోయిక్ లుక్ ఆకట్టుకుంటోంది. మంచి ఆకర్షణీయమైన రూపంతో ఆకట్టుకున్నాడు. తన ఏజ్ కి తగ్గట్టే రౌడీ బాయ్స్ ఒక అందమైన కాలేజ్ బ్యాక్ డ్రాప్ లవ్ స్టోరీ ని ఎంపిక చేసుకుని అతడు బరిలోకి దిగుతున్నాడు. విద్యార్థుల నడుమ వివాదాలు పోరాటాలతో ట్రెండీగా సాగే ప్రేమకథా చిత్రమిదని తెలుస్తోంది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తోంది. శ్రీ హర్ష కనుగంటి దర్శకత్వం వహిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. టాప్ కెమెరామెన్ మాది సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రౌడీ బాయ్స్ ని దిల్ రాజు–శిరీష్ సంయుక్తంగా నిర్మించారు. అక్టోబర్ లో మూవీని విడుదల చేస్తారు. ఈ చిత్రానికి దిల్ రాజు స్క్రిప్ట్ సహా అన్ని పనులు చూసుకోవడంతో ఆశిష్ రెడ్డి లాంచింగ్ ఎలాంటి ఢోకా లేదని...సక్సెస్ కి దగ్గరగానే ఉన్నాడన్న టాక్ వినిపిస్తోంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ కి.. తొలి లిరికల్ సాంగ్ కి శ్రోతల నుంచి మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. తాజాగా ఈ సినిమా టీజర్ ని సెప్టెంబర్ 20 రాత్రి 7 గంటలకు లాంచ్ చేస్తున్నట్లు వెల్లడించారు. టీజర్ కి సంబంధించిన పోస్టర్ లో అశిష్ రెడ్డి...అనుపమ పరమేశ్వరన్ ని ఫాలో అవుతున్నట్లు చూపించారు. దీన్ని బట్టి యూత్ ఫుల్ లవ్ స్టోరీ ఇదని క్లారిటీ వచ్చేసింది. ఇప్పటికే క్రేజీ టైటిల్ తో యూత్ లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తాజా పోస్టర్ తో ఆ అంచనాలు పెరిగాయి. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మది సినిమాటోగ్రఫీ అందిచగా... మధు ఎడిటింగ్ పనులు చూస్తున్నారు. అశీష్ డెబ్యూ మూవీ కాబట్టి థియేటర్ రిలీజ్ కే ఛాన్సెస్ ఎక్కువగా ఉన్నాయి.

## భలే కో-ఇన్సిడెంట్.. అక్కడకు చెర్రీ.. ఇక్కడకు మెగాస్టార్



కావాలనే జరిగిందని చెప్పటం లేదు కానీ.. అనూహ్యంగా రెండు రోజుల్లో ఒకటి తర్వాత ఒకటిగా చోటు చేసుకున్న ఈ రెండు సంఘటనలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయని చెప్పాలి. శేఖర కమ్ముల దర్శకత్వంలో నాగచైతన్య నటించిన లవ్ స్టోరీ మూవీ ప్రీరిలీజ్ ఫంక్షన్ ఆదివారం ఘనంగా జరగటం తెలిసిందే. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి.. బాలీవుడ్ మిస్టర్ ఫర్ఫెక్ట్ అమీర్ ఖాన్ విశిష్ట అతిథులుగా హాజరు కావటం తెలిసిందే. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. దీనికి ఒక రోజు ముందుగా.. నాగార్జున నేతృత్వంలో నడిచే బిగ్ బాస్ సీజన్ 5కు రావటం తెలిసిందే. అయితే.. హాట్ స్టార్ బ్రాండ్ అంబాసిడర్ హోదాలో ఆయన హాజరు కావటం.. అదే విషయాన్ని రివీల్ చేయటం తెలిసిందే. నాగ్ నిర్వహించే కార్యక్రమానికి చెర్రీ హాజరు కావటం ద్వారా ఆసక్తికర కాంబినేషన్ కు అవకాశం చోటు చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఆదివారం జరిగిన లవ్ స్టోరీ ప్రీరిలీజ్ ఫంక్షన్ కూడా నాగ్ కుమారుడు నాగచైతన్యకు సంబంధించిన పెద్ద ప్రోగ్రాం. దీనికి కూడా మెగా ఫ్యామిలీ నుంచి ఏకంగా మెగాస్టార్ హాజరు కావటం విశేషం. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ఈ కార్యక్రమానికి నాగార్జున మాత్రం రాకపోవటం ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకిలా? అన్నది బయటకు రాలేదు కానీ.. రెండు రోజుల వ్యవధిలో నాగ్ నిర్వహించే బిగ్ బాస్ కు మెగా వారసుడు చెర్రీ హాజరైతే.. నాగ్ కుమారుడు చైతూ ప్రోగ్రాంకు మెగాస్టార్ స్వయంగా వెళ్లటం.. చూసినప్పుడు వాటే కో-ఇన్సిడెంట్ అనుకోకుండా ఉండలేం.

## వెంకీని లైన్లో పెట్టే ప్రయత్నంలో ‘జాతిరత్నాలు’ డైరెక్టర్!



ఇప్పుడున్న యంగ్ డైరెక్టర్లలో కామెడీని పట్టుగా నడిపించడంలో అనిల్ రావిపూడి ముందు వరుసలో కనిపిస్తాడు. ‘జాతిరత్నాలు’ సినిమా చూసిన తరువాత కామెడీ పల్స్ తెలిసిన మరో యంగ్ డైరెక్టర్ వచ్చేశాడని అంతా చెప్పుకున్నారు. నిజానికి నవరసాలలో కామెడీనే కష్టమైనది. కామెడీతో అవతలవారిని మెప్పించడం చాలా కష్టం. నవ్వించడమంటే ఏడిపించడమంత వీజీ కాదని అందుకనే అంటూ ఉంటారు. అలాంటి కామెడీని తనదైన శైలిలో అనుదీప్ నడిపించాడు. అనుదీప్ దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే కామెడీ కంటెంట్ ను ఎంచుకోవడం సాహసమేనని చెప్పాలి. చాలా తక్కువ బడ్జెట్ లోనే ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టిన సినిమాను చేసిన దర్శకుడిగా ఆయనకి మంచి మార్కులు పడ్డాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక వసూళ్లను సాధించిన సినిమాగా ఇది ఒక రికార్డును నమోదు చేసింది. దాంతో ఈ కుర్ర దర్శకుడితో సినిమాలు చేయడానికి నిర్మాతలు .. హీరోలు ఉత్సాహాన్ని చూపుతున్నారు. ఇక కామెడీని ఎక్కువగా ఇష్టపడే ప్రేక్షకులు కూడా అనుదీప్ నెక్స్ట్ మూవీ ఎవరితో ఉండనుందనే విషయంపై ఆసక్తిని చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే తమిళ హీరో శివకార్తికేయన్ తో ఒక ప్రాజెక్ట్ సెట్ అవుతున్నట్టుగా వార్తలు వచ్చాయి. తమిళ .. తెలుగు భాషల్లో ఈ సినిమా రూపొందనున్నట్టుగా ఒక ప్రచారం జరిగింది. కానీ అది కేవలం ఒక రూమర్ మాత్రమేనని తేలింది. ఇక ఇప్పుడు మాత్రం ఆయన వెంకటేశ్ తో ఒక సినిమా చేసే అవకాశం ఉందనే టాక్ తాజాగా తెరపైకి వచ్చింది. ఆల్రెడీ వెంకటేశ్ కి అనుదీప్ కథను వినిపించడం పూర్తయిందనీ మార్పులు .. చేర్పుల పరంగా చర్చలు జరుగుతున్నాయని అంటున్నారు. అనుదీప్ కి తన బలం .. బలగం కామెడీనే అనే విషయం అర్థమైపోయింది. అందువలన ఈ సారి కూడా ఆయన కామెడీ కథనే సిద్ధం చేసుకున్నాడట. ఈ కథకి వెంకటేశ్ అయితే కరెక్టుగా సెట్ అవుతాడని భావించిన అనుదీప్ ఆయనను సంప్రదించడం జరిగిందట. కామెడీ చేయడం వెంకటేశ్ కి కొట్టిన పిండి. గతంలో ఈ విషయాన్ని చాలా సినిమాలు నిరూపించాయి. అలాంటి వెంకటేశ్ ను కనుక అనుదీప్ ఒప్పించగలిగితే ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లడానికి ఎక్కువ సమయం పట్టదు. మరి అనుదీప్ ను ఎంతగానో అభిమానించే నాగ్ అశ్విన్ నిర్మాతగా ఉంటాడో .. వేరే నిర్మాతలు ఎంట్రీ ఇస్తారో చూడాలి.

## నైట్ పార్టీలో జాన్వీతో ఆ అందగాడు ఎవరు?



అతిలోక సుందరని శ్రీదేవి నటవారసురాలిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది జాన్వీ కపూర్. తల్లి శ్రీదేవి తరహాలోనే జాన్వీ నాటీగా అల్లరితో ఆకట్టుకుంటోంది. వెండితెరపై శ్రీదేవి తనదైన మార్కు నటనతో పాత్రలతో అల్లరి చేస్తే జాన్వీ మాత్రం నైట్ పార్టీలతో పబ్బుల్లో ఎంజాయ్ చేస్తూ హంగామా చేస్తోంది. కరణ్ జోహార్ నిర్మించిన ధడక్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చినా అనతి కాలంలోనే తనదైన మార్కుని చాటుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నెట్ ఫ్లిక్స్ కోసం ఘోస్ట్ స్టోరీస్ కార్గిల్ వీరనారి స్ఫూర్తిదాయకమైన కథతో రూపొందిన గుంజన్ సక్సేనా.. హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన రూహీ వంటి చిత్రాలతో నటిగా మంచి మార్కులు తెచ్చుకుంది. అయితే శ్రీదేవి చరిష్మాని మాత్రం సొంతం చేసుకోలేకపోతోంది. ఆ స్థాయిలో ఆకట్టుకునే ప్రయత్నం చేయలేకపోతోంది. ఇదిలా వుంటే నిత్యం హాట్ హాట్ ఫొటో షూట్ లతో ఇన్ స్టాని హీటెక్కించే జాన్వీ తాజాగా తన సోదరి ఖుషీ కపూర్ తో కలిసి ఓ బర్త్ డే పార్టీలో హల్ చల్ చేసింది. తనదైన చిలిపి చేష్టలతో అల్లరి చేస్తూ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. జాన్వీతో పాటు ఈ ఈ పార్టీలో ఖుషీ కపూర్ కూడా పాల్గొంది. పాండమిక్ కి ముందు యాక్టింగ్ కోర్స్ కోసం న్యూయార్క్ వెళ్లిన ఖుషీ త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ రెడీ అవుతోంది. అక్క జాన్వీతో కలిసి బర్త్ డే పార్టీలో ఖుషీ కూడా హల్చల్ చేసింది. అందాల విందు చేస్తూ ఖుషీ కూడా తాను మాత్రం ఏం తక్కువ కాదని నిరూపించింది. ఇక్కడే ట్విస్ట్.. ఈ ఇద్దరితో కలిసి ఓ యువకుడు అల్లరి చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జాన్వీని అల్లుకుని సదరు యువకుడు రొమాన్స్ చేయడం గమనార్హం. ఇంతకీ అంత ఇదిగా ఒడిలో కూచుని అతడితో చిలౌట్ అవుతోంది జాన్వీ. ఇంతకీ ఎవరా కుర్రాడు? అంటూ ఆరాలు మొదలయ్యాయి. అయితే హై ప్రొఫైల్స్ లో స్నేహాలు ఏమిటో అర్థం చేసుకోవడం అంత సులువేమీ కాదు. స్నేహితులతో గాళ్స్ సాన్నిహిత్యం ఇక్కడ చాలా కామన్..!


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989